


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 30 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 40 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హస్తం గూటికి గుత్తా కుమారుడు, సోదరుడు



# కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే..

### బీజేపీకి 200 సీట్లకు మించి రావు.. సంకీర్ణ సర్కారులో మంత్రిగా నామా
### గోదావరి జలాల తరలింపునకు మోదీ ప్రయత్నిస్తుంటే కిషన్‌రెడ్డి, రేవంత్ మాట్లాడరే?
### ఖమ్మం రోడ్ షోలో మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్న

**ఖమ్మం, ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):**
కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని.. ప్రధాని మోదీ చెబుతున్నట్టు ఈసారి ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు కాదు కదా 200 సీట్లకు మించి రావని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. గోదావరి జలాలను ఇచ్చంపల్లి నుంచి కర్ణాటక, తమిళనాడుకు తరలించేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తుంటే.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడంలేదని నిలదీశారు.
వారిద్దరూ చేతకాని దద్దమ్మలని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మంలో రోడ్ షో నిర్వహించి, ప్రజలనుద్దేశించి మాట్లాడిన ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. మహబూబాబాద్ జిల్లా నుంచి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మీదుగా సోమవారం రాత్రి ఖమ్మం నగరానికి చేరుకున్న కేసీఆర్.. స్థానిక మయూరిసెంటర్ నుంచి జడ్పీసెంటర్ వరకు రోడ్‌షో నిర్వహించారు. అక్కడ జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. గిట్టుబాటు ధర లేక రైతులకు నష్టం జరుగుతుంటే రాష్ట్ర క్యాబినెట్‌తో వెళ్లి ఢిల్లీలో ధర్నా చేస్తే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు రైతుల సమస్యను పట్టించుకోలేదన్నారు.
వీరికి ఓట్లు, సీట్లు కావాలే తప్ప తెలంగాణ సమస్యలు పట్టవన్నారు. ఖమ్మం జిల్లాను 75 ఏళ్లుగా ఎవరు పట్టించుకోలేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 37 టీఎంసీల నీటిని జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేసేందుకు సీతారామ ప్రాజెక్టు ఏర్పాటు చేసుకున్నామని.. సాగర్‌లో నీరు లేకపోయినా గోదావరి జలాలతో పంటలు పండించేందుకు



## నీళ్లు ఇవ్వని మోదీని
# సాగనంపాల్సిందే

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



గుర్మిట్కల్ ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారని, 1972లో మొదటిసారిగా మీరు ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు..
కర్ణాటకలోని గుర్మిట్కల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని, మీరు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమని, తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామన్నారు . పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని, నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారన్నారు
అంతేకాకుండా..'40కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ%ౌ% ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదు.. కర్ణాటక నుంచి 26ఎంపీలను ఇస్తే%ౌ% మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవి..

# బీజేపీ, బీఆర్ఎస్, అవినీతి పార్టీలు..

### ఎన్నికల బాండ్లలోనే ఆ అంశం రుజువైంది
### సిగ్గు లేకుండా కేసీఆర్ బస్సుయాత్ర చేస్తుండు
### భారీ మెజారిటీతో ఖమ్మం అభ్యర్థిని గెలిపిస్తాం
### డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి



# ఆర్టీసీ ఉద్యోగులకుఊరట

### పొదుపు సొమ్ము వెనక్కి తీసుకునేందుకు చర్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)**
ఆర్టీసీ ఉద్యోగులు రుణపరపతి సహకార సంఘం (సీసీఎస్)లో దాచుకున్న పొదుపు సొమ్మును వెనకి తీసుకునేందుకు వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించి చెల్లింపులు ప్రారంభించాలని సీసీఎస్ నిర్ణయించింది. వారంరోజుల్లోపే ఈ ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందని సీసీఎస్ వర్గాలు వెల్లడించాయి.



# ఆరో దశ నోటిఫికేషన్ విడుదల: ఈసీ

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో..
### 57 స్థానాలకు మే 25న ఎన్నికలు
### 6 వరకు నామినేషన్ల స్వీకరణ.. 9న ఉపసంహరణ
### ఆరో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




# కాంగ్రెస్ దివాలాకోరు విధానం

### సంపద పునఃపంపిణీ అర్బన్ నక్సల్ ఆలోచన ధోరణి.. పలు ఇంటర్వ్యూల్లో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: కాంగ్రెస్ దివాలా కోరు విధానాలను అనుసరిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆ పార్టీది అర్బన్ నక్సల్ ఆలోచన ధోరణి అని చెప్పారు. సంపద పునఃపంపిణీ ప్రతిపాదన ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కొన్ని వార్తా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలపై ఆయన తన మనసులోని మాట బయటపెట్టారు. కాంగ్రెస్, వామపక్షాలు జట్టుకట్టి కేరళ రాష్ట్రాన్ని ఇప్పటికే దివాలా అంచులకు చేర్చాయని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో సైతం అదే పనిలో ఉందని ఆయన అన్నారు. ప్రజల మధ్య విభజన రేఖ గీయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని, దేశభక్త ప్రజానీకం దీన్ని అంగీకరించబోదని ఆయన అన్నారు.
లోక్‌సభ ఎన్నికల్లో తమకు 400కు పైగా సీట్లు వస్తాయన్న విశ్వాసాన్ని మోదీ వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను కాపాడేందుకే తమకు ఇన్ని సీట్లు అవసరమన్నారు.



# బీజేపీ, బీఆర్ఎస్, అవినీతి పార్టీలు..

**ఖమ్మం, ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):**

దేశంలో అతిపెద్ద అవినీతి పార్టీలుగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గుర్తింపు పొందాయని, ఎన్నికల బాండ్ల పేరుతో జరిగిన అవినీతిలోనే ఇది రుజువైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల వ్యూహంపై చర్చించేందుకు ఖమ్మం లోక్‌సభ స్థానం పరిధిలోని ఎమ్మెల్యేలతో సోమవారం వారు సమావేశమయ్యారు.

అనంతరం విలేకరుల సమావేశలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ కొత్తగూడెం సభలో కాంగ్రెస్ అవినీతి పార్టీ అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గత పదేళ్లలో దేశ సంపదను మోదీ, రాష్ట్ర సంపదను కేసీఆర్ దోచుకున్నారన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టబోతున్నారన్నారు. అధికారం కోల్పోయిన కేసీఆర్ నాలుగు నెలలకే ఆగలేకపోతున్నారని, సిగ్గు లేకుండా బస్సు యాత్రలు చేస్తున్నాడని దుయ్యబట్టారు.

వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతే.. అది కాంగ్రెస్ వల్లేనని విమర్శించడం అవివేకమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 15 లోక్‌సభ స్థానాలు గెలుస్తుందని, అందులో ఖమ్మం స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలిచి రేవంత్‌రెడ్డిని సీఎంను చేసుకున్నారన్నారు.

అలాగే లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెసకు మద్దతుగా నిలిచి రాహుల్‌గాంధీని ప్రధానిని చేసుకోవాలని సూచించారు. వచ్చే నెల 4న కొత్తగూడెంలో సీఎం రేవంత్‌రెడ్డి సభ ఉంటుందని, దానిని జయప్రదం చేయాలని కోరారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఏ మొహంతో ప్రజల వద్దకు వస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెసకు అనుకూల పవనాలున్నాయన్నారు. దేశంలోనూ 'ఇండియా' కూటమికి ప్రజలు మద్దతు పలుకుతున్నారని తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగులకుఊరట

టీఎస్ ఆర్టీసీలోని ఉద్యోగులు, కార్మికులు కలిసి రుణపరపతి సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నెలనెలా వేతనంలోంచి కొంత సొమ్మును సీసీఎస్‌లో పొదుపు చేసుకుంటారు. అవసరం వచ్చినప్పుడు తకువ వడ్డీతో రుణం తీసుకుంటారు. సభ్యత్వం రద్దు చేసుకున్నప్పుడు లేదా ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారి సొమ్మంతా వడ్డీతో కలిపి వెనకి వస్తుంది. ఈ సొమ్మును ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం వాడేసుకుంది.

దీంతో 2020 అక్టోబర్ నుంచి అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. గతంలో సీసీఎస్‌లో 51వేల మంది సభ్యులు ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 31వేలకే పరిమితమైంది. అసలు, వడ్డీ కలిపి ఆర్టీసీ యాజమాన్యం తమకు రూ.1,130 కోట్లు ఇవ్వాలని సీసీఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఆర్టీసీ యాజమాన్యం ఎట్టకేలకు స్పందించి ప్రస్తుతానికి రూ.150 కోట్లు చెల్లించింది. కార్మికుల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో 10,600 పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో రుణం కోసం వచ్చినవి 6,800 కావటం విశేషం. ఉద్యోగ విరమణ చెందిన వారివి వెయ్యి, సభ్యత్వం రద్దు చేసుకున్న ఉద్యోగుల నుంచి 2,800 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. లోన్ అప్లికేషన్ల కోసం రూ.200కోట్లు.. రిటైర్మెంట్, సభ్యత్వం రద్దు చేసుకున్నవారికి రూ.90 కోట్లకుపైగా కావాల్సి ఉంటుంది. యాజమాన్యం ఇచ్చినవి రూ.150కోట్లు కాగా, సీసీఎస్ రూ.150 కోట్లను రుణంగా తీసుకుంటోంది. దీంతో దరఖాస్తుదారులకు అవసరమైన నిధులు సర్దుబాటు అవుతున్నాయని సీసీఎస్ ప్రతినిధి వెల్లడించారు.

విజయవాడ–హైదరాబాద్ మధ్య 10 నిమిషాలకో ఆర్టీసీ బస్సు

హైదరాబాద్–విజయవాడ రూట్‌లో ప్రతి 10నిమిషాలకో ఆర్టీసీ బస్సు అందుబాటులో ఉంటుందని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. అందులో లహరి ఏసీ స్లీపర్ 2, నాన్- ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 2, ఈ–గరుడ 10, గరుడ ప్లస్ 9, రాజధాని 41, సూపర్ లగ్జరీ 62 ఉన్నాయన్నారు. ఈ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే వారికి తిరుగుప్రయాణ టికెట్‌పై 10 శాతం డిసౌంట్ వర్తిస్తుందన్నారు. ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్ సైట్ http://tsrtconline.inని సంప్రదించాలని సూచించారు.

## తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తి అరెస్ట్

**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన సుద్దాల వెంకటస్వామి ( తండ్రి దుర్గయ్య ) అనునతడు 2010 సంవత్సరంలో చొప్పదండి గ్రామస్తుడైన పెద్దల్లి గట్టయ్య అనునత నుండి సర్వేనెంబర్ 439,440, 441లో రెండు గంటల భూమిని కొనుగోలు చేసినాడు. అట్టి భూమి తన అవసరాల నిమిత్తం 2016 సంవత్సరంలో రామడుగు కు చెందిన వైద్యుల మహేందర్ రెడ్డి అనునతనికి అమ్మి రిజిస్ట్రేషన్ చేసినాడు.ఆ తరువాత అట్టి భూమి పలు రిజిస్ట్రేషన్ ల తర్వాత చొప్పదండి కి చెందిన వల్లాల కృష్ణహరి అనునతుడు కొనుగోలు చేసినాడు. కృష్ణహరి అట్టి భూమి మోకాపై వెళ్ళుటకు ప్రయత్నిస్తుండగా నిందితుడు సుద్దాల వెంకటస్వామి కృష్ణ హరి అనునతన్ని మోకాపై రానీయకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ,తాను అమ్మిన భూమిని, దానిని అనుకొని ఉన్న 442 సర్వే నెంబర్ లోని రెండు గంటల భూమిని కబ్జా చేసి మొత్తం 484 గజాలు భూమిని తన భార్య సుద్దాల తరుణి పేరుతో 2007 సంవత్సరంలో తన భార్య పేరు మీద గ్రామపంచాయతీ రికార్డుల్లో ఎలాంటి గృహ నిర్మాణం చేయకుండా తప్పుడు దృవ పత్రాలతో దొంగ ఇంటి నెంబర్ పొంది పొంది కబ్జా చేసినాడు. అట్టి మొకపై కొనుగోలు చేసినటువంటి వ్యక్తులు ఎవరు వెళ్లిన వాళ్లని భయభ్రాంతులకు గురి చేస్తూ అట్రసిటీ కేసులు పెడతానని బెదిరిస్తున్నాడు.

కావున అంతకు ముందే అమ్మిన భూమిని, తన దానిని ఆనుకొని ఉన్న మరో రెండు గుంటల భూమిని ఎలాగైనా కబ్జా చేయాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ రికార్డులను ఫోర్జరీ చేసి, తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి పలువురికి డబల్ రిజిస్ట్రేషన్లు చేసి , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతానని బెదిరింపుల గురి చేస్తున్నాడని చొప్పదండి కి చెందిన వల్లాల కృష్ణ హరి ఫిర్యాదు మేరకు సుద్దాల వెంకటస్వామి అతని భార్య సుద్దాల తరుణ్ లపై కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఆరోపణలు రుజువు కావడంతో సోమవారం రోజు సుద్దాల వెంకటస్వామిని తన ఇంటి నందు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరం

**బెజ్జంకి/సిద్దిపేట,ఏప్రిల్29(అక్షరం న్యూస్):**

మండలంలోని వడ్లూర్ బేగంపేటలో సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరంను మే 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్నట్లు శిక్షణ శిబిర ఇంచార్జ్ వెగ్గలం సతీష్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంను జిల్లా క్రీడలు, యువజన శాఖ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలంలో పిల్లలకు మానసికోల్లాసం, గ్రామీణ క్రీడాకారులలో క్రీడల పట్ల ఆసక్తితో పాటు సాఫ్ట్ బాల్ క్రీడలో నైపుణ్యం పెంపొందించేందుకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని ఉదయం, సాయంత్రం నిర్వహింస్తామని ఆసక్తిగల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## 60 వేల టన్నుల దాన్యం కొనుగోళ్లు...

### –జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్..

పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్ 29 / అక్షరం న్యూస్: జిల్లాలో రబీ సీజన్లో 3లక్షల టన్నుల వరి దాన్యం కొనుగోలు చేసేందుకు అంచనా వేయడం జరిగిందని ఇప్పటి వరకు 60 వేల టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేసామాని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మండల కేంద్రంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో మరియు గుండారంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో వరి దాన్యం విక్రయాలు, హమాలీల సంఖ్య, అక్కడి కేంద్రాలలోని పరిస్థితులు, కాంటాలా నిర్వాహణ ఏ సమయాల్లో నిర్వహిస్తున్నారు, రిజిస్టర్ల నిర్వాహణ తీరులను పరిశీలించడంతో పాటు సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి దాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి నిత్యం జిల్లాలోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షస్తూ అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన వరి దాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు కూడ వారి ఖాతాల్లో ఆలస్యం జరగకుండా జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహసీల్దార్ ఆరిపోద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వర్ రావు, ఆర్ఐ సముదాని, ఏపిఎం శైలజా శాంతి, పిఏసిఎస్ కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## కోహెడలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు



కోహెడ/సిద్దిపేట, ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)కోహెడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా తిరుగుతూ... కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారం లో కోహెడ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కోహెడ మండల నాయకులు కోహెడ గ్రామ శాఖ బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కి మద్దతుగా నందీశ్వర్ గౌడ్ ప్రచారం

కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)బస్వాపూర్–బత్తులవానిపల్లి–వరుకోలు గ్రామాల్లో ఘర్ ఘర్ బిజెపి పోగ్రాంలో కరీంనగర్ పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ కి మద్దతుగా పాల్గొని

మాజీ ఎమ్మెల్యే టి. నందీశ్వర్ గౌడ్ ప్రచారం నిర్వహించారు.బస్వాపూర్ గ్రామంలో బిజెపి కార్యకర్తలు తీసుకొన్న పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం తో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం బత్తులవానిపల్లి గ్రామంలో మహిళలను కలిసి బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ని గెలిపించాలని నరేంద్ర మోదీకి మద్దతుగా నిలవాలని కోరారు.వరుకోలు గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని గౌడ కులస్తులను నరేంద్ర మోదీ కి మద్దతుగా నిలవాలని కోరారు పార్టీ శ్రేణులతో ముచ్చటించిన అనంతరం మాట్లాడుతూ ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నిత్యం ప్రజల మధ్యనే గడిపే బండి సంజయ్ ని గెలిపించి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతుగా నిలపాలని ప్రజలను అభ్యర్థించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బండి సంజయ్ ని ఎదుర్కోలేని పార్టీలు బిజెపి పార్టీపై అసత్య ప్రచారాలు సాగిస్తూ చేసే విష ప్రచారాలకు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలను కోరారు.మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ ని రేణుక ఎల్లమ్మ దేవాలయం కమిటీ వారు పార్టీ శ్రేణులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, మండల ఇంచార్జి కోఆర్డినేటర్ ఏనుగుల సందీప్, బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి, ఓబీసీమోర్చా మండల అధ్యక్షుడు కక్కర్ల దామోదర్ గౌడ్, తో పాటుగా బస్వాపూర్, బత్తులవానిపల్లి,వరుకోలు, గ్రామాల వివిధ బాధ్యతల్లో ఉన్న బిజెపి నాయకులు కెడికే కిష్టారెడ్డి, తుపాకుల రవి, సామల గిరిధర్, పుల్లూరి నవీన్ చారి,తుపాకుల శివాజీ, అసాని నరేందర్, గంప బాబు, తాడెం బాబు, జంగపల్లి సాయి, తాటిపాముల తిరుపతి, గంప సాయి, మారెల్లి కరుణాకర్, బత్తిని రమేష్ గౌడ్, అలెటి కిష్టారెడ్డి, చిట్టిరేడ్డి జైపాల్ రెడ్డి, మెండే సంతు, శనిగరం సంతోష్, బండారు ప్రశాంత్, మడ్డి పర్శరాములు, ముత్యాల రమణారెడ్డి, కంటే శంకర్,గుర్రం ప్రభాస్, మామిడి సంపత్, బత్తిని శ్రీనివాస్, కోమిరె పవన్, శివకుమార్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నీళ్లు ఇవ్వని మోదీని సాగనంపాల్సిందే

మోడీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదు.. ఖాళీ చెంబు తప్ప.. కరువు వస్తే కనీసం బెంగుళూరుకు నీళు కూడా ఇవ్వలేదు.. నరేంద్ర మోడీ ప్రజలను నమ్మించి మోసం చేశారు%ొ% అలాంటి మోదీని ఓడించాల్సిన అవసరం ఉంది.. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి.. సమర్థుడు, మీ కోసం కొట్లాడే వారికే ఓటువేసి గెలిపించండి%ొ% ఇక్కడ కాంగ్రెస్ కు ఒక్క ఓటు వేస్తే%ొ% ఇక్కడున్న ముగ్గురు నాయకులు మీకు సేవ చేస్తారు.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నారు.. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్ కు ఓటు వేయండి.. ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ ను గెలిపించండి%ొ% లక్ష మెజారిటీతో ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించండి%ొ%' అని రేవంత్ రెడ్డి కోరారు,

## కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే..

ప్రాజెక్టు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

ఇప్పుడు గోదావరి జలాలు ఇచ్చంపల్లి దగ్గర ఎత్తుకెళితే జిల్లాకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని మోదీ గోదావరి జలాలు తరలించే ప్రతిపాదన తెస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రానికి వచ్చే నీళ్ల లెక్క తేల్చేదాకా తన తల తెగిపడినా సరే నీరు తీసుకెళ్లేందుకు ఒప్పుకునేది లేదని తేల్చి చెప్పానన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ 12 ఎంపీ సీట్లు గెలవబోతోందని.. ఖమ్మంలో నామాను గెలిపిస్తే కేంద్రంలో వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కేంద్రమంత్రి అవుతారని పేర్కొన్నారు.

గెలిపించండి ప్లీజ్..

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో రూ.50వేల కోట్ల అభివృద్ధి జరిగిందని వెల్లడించారు. తెలంగాణవాణి పార్లమెంట్‌లో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జడ్పీసెంటర్ నుంచి శ్రీశ్రీ సర్కిల్ వరకు బస్సుయాత్ర నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు బస్సుయాత్ర వెంట పరుగులు తీశారు. కేసీఆర్ రాత్రి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాసంలో బస చేశారు.

## హస్తం గూటికి గుత్తా కుమారుడు, సోదరుడు

**నల్లగొండ, ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎసకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి, ఆయన సోదరుడు జితేందర్‌రెడ్డి కాంగ్రెసలో చేరారు.

సోమవారం ఉదయం హైదరాబాద్‌లో సీఎం నివాసంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అమిత్‌రెడ్డి, జితేందర్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి స్వయంగా కండువాలు కప్పి కాంగ్రెసలోకి ఆహ్వానించారు. అంతకుముందు గుత్తా అమిత్‌రెడ్డి నివాసానికి వెళ్లిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాసమున్షీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెసలో చేరాలని ఆహ్వానించారు.

ఇందుకు సుముఖత వ్యక్తం చేసిన అమిత్, వారితో కలిసి సీఎం నివాసానికి వెళ్లి అక్కడ పార్టీలో చేరారు. గుత్తా తనయుడు, సోదరుడు పార్టీ మారడంతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చర్చనీయాంశంగా మారింది. ఆయన సైతం ఇప్పటికే పలుమార్లు సీఎం రేవంత్ పాలన బాగుందని కితాబిచ్చారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి అప్పటి మంత్రుల వైఖరే కారణమని, బీఆర్ఎసలో నియంతృత్వ విధానాలు అమలవుతున్నాయని ఇటీవల విమర్శలు గుప్పించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ఆయన పదవీకాలం పూర్తయ్యేంత వరకూ కొనసాగుతారా..? లేక ఆ పదవికి రాజీనామా చేసి కాంగ్రెసలో చేరతారా..? అనే విషయం తేలాల్సి ఉంది.

## కాంగ్రెస్ దివాలాకోరు విధానం

దక్షిణ భారత రాష్ట్రాల నుంచి వెలువడే ఫలితాలు అనేక భ్రమల్ని పటాపంచలు చేస్తాయన్నారు. తన మాటే తన గ్యారెంటీ అని ప్రధాని స్పష్టం చేశారు. ఎక్స్–రే లేదా సామాజిక–ఆర్థిక సర్వే చేపట్టనున్నట్టు ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ప్రకటన గురించి మాట్లాడుతూ.. ఎక్స్–రే అంటే ప్రతి ఇంటిపై దాడి చేయడమని, ఎవరైనా మహిళ ధాన్యాలు నిల్వ ఉంచే చోట బంగారాన్ని దాచి ఉంచితే దాన్ని కూడా ఎక్స్–రే చేస్తారని చెప్పారు.

ఆభరణాలను జప్తు చేస్తారని, భూమి రికార్డులను పరిశీలిస్తార ని తెలిపారు. వీటిని పునఃపంపిణీ చేస్తారన్నారు. ఈ మావోయిస్టు భావజాలం ప్రపంచానికి ఎప్పుడూ సాయం చేయలేదని, ఇది పూర్తిగా 'అర్బన్ నక్సల్స్' ఆలోచన అని ప్రధాని పేర్కొన్నారు. వారు దోచుకోవడానికి ప్రణాళిక రచిస్తున్నారని, ఈ నేపథ్యంలో దేశాన్ని మేల్కొల్పడం తన బాధ్యతని ప్రధాని అన్నారు. మరోవైపు వారసత్వ పన్నుపై కాంగ్రెస్ సీనియర్ నేత శ్యాం పిట్రోడా చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని మాట్లాడుతూ.. వారసత్వ పన్నును అమలు చేసే లేదా పరిశీలించే ఆలోచన బీజేపీకి లేదన్నారు

## ఆరో దశ నోటిఫికేషన్ విడుదల: ఈసీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):**

సార్వత్రిక ఎన్నికల సమరంలో భాగంగా ఆరో దశ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈసీ సోమవారం విడుదల చేసింది. 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 57 స్థానాలకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. బిహార్, హరియాణా, ఝార?ండ్, ఒడిశా, యూపీ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలోని పార్లమెంటు స్థానాలకు ఈ ఎన్నికలు జరుగనున్నాయి.మే 25న పోలింగ్ జరుగుతుంది. నామినేషన్ల స్వీకరణ సోమవారం ప్రారంభమైంది. ఈ దశలో తెలంగాణకు చెందిన శ్రీకళారెడ్డి యూపీలోని జౌన్‌పూర్ స్థానం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. కన్నయ్యకుమార్ నార్త్ ఈస్ట్ ఢిల్లీ నుంచి కాంగ్రెస్ తరఫున బరిలో నిలవనున్నారు.

## తెలంగాణ నుంచి లోక్‌సభ బరిలో 525 మంది!

**సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది**

**ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది**

**ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ**

హైదరాబాద్, ఏప్రిల్ 29 రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో వివిధ పార్టీలకు చెందిన 525 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగిసింది. దీంతో బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలను అధికారులు ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఇతర ప్రధాన పార్టీలతోపాటు, ఇండిపెండెంట్ అభ్యర్థులు 893 మంది నామినేషన్లు వేయగా.. వాటి పరిశీలన అనంతరం 625 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. కాగా, అందులో 100 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 525 మంది ఈ ఎన్నికల్లో పోటీ పడనున్నారు.

# విజయ సంకల్ప యాత్ర -2

## ముత్తీనేని వీరయ్య...

**సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):-**

హుజూర్ నగర్ నియోజక వర్గం లో కి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విజయ సంకల్ప యాత్ర -2( వికలాంగులు, వితంతువులు వృద్దులు, ఫించన్ దారులు, పెరిక కులస్తుల సంక్షేమం దొంగరి వేంకటేశ్వర్లు, నేరేడు చర్ల పట్టణ అద్యక్షుడు కీత భద్రయ్య, హుజూర్ నగర్ నియోజక వర్గం లో నీ అన్నీ మండలాల పెరిక(పురగిరి క్షత్రియ) కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘన స్వాగతం పలికారు అనంతరం యస్ కె యస్ పంక్షన్ హాల్ లో సభ నిర్వహణ చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్, పెరిక కుల కార్పొరేషన్ సాధకులు ముత్తీనేని వీరయ్య హాజరై ప్రసంగించారు వారు మాట్లాడుతూ పెరిక కులస్తుల దశాబ్దాల కలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేరికలకి అత్మ బందువు అయిందని అన్నారు బి జె పి బి, ఆర్ ఎస్ లకి కార్పొరేషన్ ఏర్పాటు చేయమని వినతి పత్రాలు ఇచ్చిన గడ్డి పోస లెక్క తీసిపారేశారన్నారు కానీ కాంగ్రెస్ గుర్తించి మేనిపేస్టోలో పెట్టీ ప్రభుత్వం ఏర్పడగానే క్యాబినేట్ ఆమోదించి కార్పొరేషన్ నీ ఏర్పరిచిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునే సమయం పెరికలకి వచ్చింది అన్నారు ఎక్కడ చూసినా పెరిక కులస్తులు మా యాత్రకి మద్దతు తెలిపి కాంగ్రెస్ కి ఓటేస్తాము అనడం సంతోష కరమైన విషయం అన్నారు.నల్లగొండ పార్లమెంట్ లో ఉన్న పెరిక కులస్తులు దాదాపు 80 వేల ఓట్లు,వికలాంగులు, వితంతువులు , వృద్దులు, ఫించన్ దారుల 3లక్షల ఓట్లు కాంగ్రెస్ కీ మద్దతు తెలిపి కుందూరు రఘు వీర్ రెడ్డి కి అత్యధిక మెజారిటీ ఇవ్వాలి అన్నారు...ఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ నియోజక వర్గం పీ సి సి మెంబర్, పెరిక కుల సీనియర్ నాయకులు దొంగరి వేంకటేశ్వర్లు, నేరేడు చర్ల పట్టణపెరిక కుల అద్యక్షుడు కిత భద్రయ్య,పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ అద్యక్షుడు కోట మల్లికార్జున్ రావ్ , పట్టణ కుల ప్రధాన కార్యదర్శి జనార్ధన్, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కటికం లక్మి నారాయణ , కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, పట్టణ గౌరవాధ్యక్షులు బొలిషెట్టి లక్మీ నారాయణ, ప్రచార కార్యదర్శి దొంగరి వెంకన్న హుజూర్ నగర్ పట్టణ అద్యక్షుడు కితా సుధాకర్,యువజన సమన్వయ కర్త బాల్యారి సతీష్, హుజూర్ నగర్ నియోజక వర్గం కుల యువజన అద్యక్షుడు పిన్నని సంపత్, ఎంపీటీసీ బాల్దారి సందిప్, తో పాటు హుజూర్ నగర్ నియోజక వర్గం లో నీ వివిధ గ్రామాల పెరిక కుల ముఖ్య నాయకులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు





## అండర్ 25 కిలోల విభాగం లో గోల్డ్ మెడల్ సాధించిన గమన్ రెడ్డి





**సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్లకి చెందిన కొణతం గమన్ రెడ్డి జి.టి.ఎ. తైక్వండో ఆద్వర్యం లో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ ఓపెన్ తైక్వండో చాంపియన్షిప్ 2024 అండర్ 25 కిలోల విభాగం లో గోల్డ్ మెడల్ సాధించారు. బ్లాక్ బెల్ట్ కి ఒక్క అడుగు దూరం లో ఉన్న గమన్ రెడ్డి ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్తాయిలో మొత్తం 6 మెడల్స్ (గోల్డ్-3, సిల్వర్-3) సాధించారు. 2024 లో నేపాల్, శ్రీలంక, అర్జెంటీనా లో జరగబోతున్న ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం అవుతున్నారు.. అల్కాపూర్ టౌన్ షిప్ లోని స్కాలర్స్ అకాడమి లో 4వ తరగతి చదువుతున్నారు. టౌన్ షిప్ లో ఉన్న కోచ్ సైకం సుబ్బారావు ఎస్ ఐ టీ ఎస్ సంస్థ లో శిక్షణ పొందుతున్నారు. గమన్ రెడ్డి నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మి ల మనుమడు. విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు ఉదయ్ కుమార్ రెడ్డి, శోభన కుటుంబ సభ్యులు, ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, స్కాలర్స్ అకాడమి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## దళిత వ్యతిరేక బిజెపిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలి.

### డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దళిత వ్యతిరేక బిజెపిని చిత్తు చిత్తుగా ఓడిద్దామని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.

అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా కౌన్సిల్ సమావేశం అవుట వెంకటస్వామి అధ్యక్షతన సోమవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం దళితులకు చేసింది శూన్యం. బిజెపి పాలనలో దళితులకు రక్షణ లేదు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కొరకు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని మారుపాక అనిల్ కుమార్ అన్నారు.బిజెపి మోడీ నేతృత్వంలో అధికారంలోకి వచ్చాక దేశంలో మత సామరస్యం తీవ్రంగా దెబ్బతింది. దళితుల పైన దాడులు పెరిగినాయి. లౌకిక దేశాన్ని హిందూ రాజ్యాంగ మార్చడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శరవేగంగా పావులు కదుపుతుంది.. దళితులపై దాడులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని తన గుప్పట్లోకి తీసుకుంది. స్వతంత్ర న్యాయవ్యవస్థ అస్తిత్వం కూడా ప్రమాదంలో పడింది. ఆర్ఎస్ఎస్ కన్ను సన్నుల్లోని బిజెపి పదేండ్ల పరిపాలనలో దేశం సరిహద్దు ఉద్రిక్తతలు, దేశంలోపల మత విద్వేషాలు, గ్రామాల్లో కుల ఘర్షణలు మినహా బిజెపి దేశ ప్రజలకు ఈసుమంత మేలు జరగలేదు. పైగా దేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి పూనుకుంది.రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ఒక పథకం ప్రకారంగా సకల ప్రయత్నాలు ప్రారంభించింది. 400 సీట్లు పార్లమెంట్లో గెలిస్తే భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేస్తామని కర్ణాటక బిజెపి ఎంపీ అనంత హెగ్డే వాఖ్యానించాడు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా మళ్ళీ అధికారులకు రావాలని చూస్తున్నా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దళితులంత ఏకమై బిజెపిని ఓడించాలని ఆయన అన్నారు. ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు లేదు, విద్య , వైద్య రంగాల్ని మెరుగుపరిచిన దాఖలాలు ఎక్కడా లేవు. 2014 ఎన్నికల అబద్దాలు మాయలు మ్యాజిక్కులతో మోడీని




అధికార పీఠం ఎక్కించిన అంబానీ , అదానీలకు పవర్ లోకి వచ్చిన వెంటనే ఆయిల్ కంపెనీలు, సీపోర్ట్ లు, ఎయిర్పోర్టులు విద్యుత్ ప్రాజెక్టులు, రైల్వేలు , రోడ్లు టోల్ గేట్లతో సహా అనేక ప్రభుత్వ సంస్థలు,కట్టబెట్టి మోడీ తన కృతజ్ఞత చాటుకున్నాడు. ఆఖరికి పోర్టులు కూడా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే ధనార్జనే ధ్యేయంగా స్మగ్లింగ్ , మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి అనైతిక చర్యలకు దేశం తలుపులు తెరిచినట్టే. ,నోట్ల రద్దుతో దేశాన్ని అల్లకల్లోలం చేశారు. కరోనా సమయంలో ప్రజల్ని గాలికొదిలేశారు. కార్మిక చట్టాలు, రైతు చట్టాలతో రైతులను సామాన్యులను అష్టకష్టాలు పెట్టారు. ఆర్థిక వ్యవస్థ కుంటుబడింది. జీడీపీ ఘోరంగా పడిపోయింది. నిత్యావసర వస్తువుల ధరలు అందనంత ఎత్తుకి ఎదుగుతూ సామాన్యుడి బతుకు భారమైందని అన్నారు.ఈ సమావేశం లో డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి బండి లక్ష్మిపతి,నాయకులు చిన్నపాగ శ్రీనివాస్,బాల పీరు, మారేడుశివశంకర్, సురేష్ ,బండి శ్రీను, దాసరి బాలకృష్ణ, తప్పేట కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జేపీ నడ్డా బహిరంగ సభకు బయలుదేరిన ఖానాపూరం మండలం బిజెపి నాయకులు



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ ఏప్రిల్ 29 అక్షరం న్యూస్/**

మహా బాద్ పార్లమెంట్ పరిధిలో మహా బాద్ లో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె. పి. నడ్డ ముఖ్య అతిధిగా పాల్గొనే బహిరంగా సభకు భారతీయ జనతా పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన ఖానాపూర్ భాజపా శ్రేణులు, ఈ కార్యక్రమం లో మండల ఇన్చార్జి తడుక అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్య దర్శి జల్లి మధు, లింగ బత్థుల యక సాయన్న అతిక కుమార్ స్వామి, నార్లపురం పాపయ్య, శోభన్,శ్యామ్, కిరణ్, కళ్యాణి,వెంకటేష్ సమా మల్లా రెడ్డి తదితరులు

## రిజర్వేషన్లు తీసేస్తే బీజేపీ నేతలను తరిమి కొడతారు: నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ జిల్లా /కాంగ్రెస్ భవన్ /అక్షరం న్యూస్ :**

కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని ఆరోపించారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకమని చెప్పారు. రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకిస్తోందన్నారు. రిజర్వేషన్లు ముట్టుకుంటే బీజేపీ నేతలు మాడిమసై పోతారని వార్నింగ్ ఇచ్చారు.కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని ఆరోపించారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకమని చెప్పారు. రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకిస్తోందన్నారు. రిజర్వేషన్లు ముట్టుకుంటే బీజేపీ నేతలు మాడిమసై పోతారని వార్నింగ్ ఇచ్చారు. రిజర్వేషన్లు తీసేస్తే బీజేపీ నేతలను తరిమి కొడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు వాళ్ళ దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మందలించారు.రిజర్వేషన్లు తీసే ఆలోచన ఉన్న బీజేపీ నేతలని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఎస్సీ, ఎస్టీలకు బీజేపీ ఏం చేసిందో కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో మోదీ 400 ఎంపీ సీట్లు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. దళితులకు, బలహీన వర్గాలకు మోదీ ఏం న్యాయం చేయలేదని విరుచుకుపడ్డారు. సోమవారం మాట్లాడుతూ... రిజర్వేషన్లకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమన్నారు. దెబ్బ తగిలిందనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ బయటకు వచ్చి స్టేట్మెంట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు.గుడులకు చేసిందేంటి? అని ప్రశ్నించారు. పదేళ్లలో బీజేపీ ఎన్ని గుళ్లను నిర్మించిందని నిలదీశారు. మంగళ సూత్రాలు తెంచే సంస్కృతి తమ పార్టీది కాదన్నారు. ఆస్తులు ఇచ్చిన చరిత్ర తప్పా.. గుంజుకున్న చరిత్ర కాంగ్రెస్‌కి లేదన్నారు. మోదీ నైతికంగా దిగజారారని ఆరోపించారు.

## అరోరా కాలేజీ విద్యార్థులను అభినందించిన

### -జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్29/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఇంటర్మీడియట్ ఫలితాల్లో అరోరా కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు అందుకుగాను జోగులాంబ జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ విద్యార్థులను అభినందించారు. ఆరో కాలేజీ విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో స్టేట్ సెకండ్ ర్యాంకు మరియు జిల్లా ఫస్ట్ ర్యాంక్ కే ఉదయ్ కుమార్ 992/1000 సాధించారు అలాగే యు లక్ష్మి 983/1000, యు భావన 980/1000, ఇంటర్ సెకండియర్ బైపీసీలో కే అఖిల 985/1000, కే భార్గవి 981/1000 సాధించగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో జి దివ్య సుధ 464/470, కె. మనీషా 455/470, బి. కె. ఉమ శ్రీ 447/470, వి క్రీస్టో లైట్ 447/470 మరియు ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో యు వైష్ణవి 422/440 ఉత్తీర్ణతలు సాధించి ఔరా అనిపించారు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన ఆరోరా కాలేజీ విద్యార్థులను సోమవారం నోడల్ ఆఫీసర్ హృదయరాజు జిల్లా కేంద్రం కార్యాలయంలో శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆరోరా కాలేజీ కరస్పాండెంట్ సుమన్,లెక్చరర్లు నరసింహ చారి, శ్రీనివాసులు,మధు బాబు, దానమయ్య లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన తీన్మార్ మల్లన్న

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ఏప్రిల్ 29 అక్షరం న్యూస్/**

హనుమకొండ లోని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో మాధవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తీన్మార్ మల్లన్న అనంతరం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలు ఆశాలపై కాసేపు తీన్మార్ మల్లన్న చర్చించారు, అనంతరం ఒకరికొకరు శాలువతో సత్కరించుకున్నారు.



## ప్రపంచ ఆహార వృధా నివారణ దినోత్సవం.




**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఏప్రిల్ 29(అక్షరం న్యూస్):-**

ప్రపంచ ఆహార వృధా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు ప్రజలంతా ఆహార పదార్థాల వృధా నివారణకు తోడ్పడాలని కోరారు నేరేడుచర్ల పరిసర ప్రాంత ప్రజలు శుభకార్యాలు, వివిధకార్యక్రమాలు, వేడుకల్లో మిగిలిపోయే ఆహార పదార్థాలను వృధాగా పడవేయకుండా సద్వినియోగం అయ్యేందుకు అవి అవసరమయ్యే వారికి అందించేందుకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సభ్యులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ తయారుచేసిన పోస్టర్లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్ల ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు ఆధ్వర్యంలోఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు,గుండాసత్యనారాణ, సభ్యులు ఎస్ కే యూసఫ్, ఎం వెంకట్ రెడ్డి, కోటేశ్వరరావు, చిలకరాజు శ్రీను, పి ప్రభాకర్, వి నటరాజ్, కొత్త లక్ష్మణ్ దితరులు పాల్గొన్నారు

## సిపిఐ బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిద్దాం...

### -సిపిఐ శ్రేణులకు ధనుంజయ నాయుడు దిశా నిర్దేశం

**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఏప్రిల్ 29 అక్షరం న్యూస్**

సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని దక్షిణ భారతదేశంలోనే అఖండ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు సిపిఐ శ్రేణు లకు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల మండలం బోడల్ దిన్న గ్రామంలో జరిగిన సిపిఐ పార్టీ ప్రజాసంఘాల బాధ్యులసమావేశంలో మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాగుండాలంటే, దేశ విశాల ప్రయోజనాల కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని, ప్రజా క్షేమం కోరుకుంటే లౌకికవాదమే కోరుకోవాలని, మతోన్మాదం అనేది తిరోగమనానికి సూచిక అని, దేశంలో ప్రమాదకరమైనటువంటి బిజెపి మతోన్మాద శక్తులకు ఎదుర్కోవడానికి ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తున్నదని చెప్పిన్నారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం మహిళా సమాచార జిల్లా వర్గ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ఓ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉన్నారు



## పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న బండి సంజయ్

**-చొప్పదండి లో జరిగిన ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన**
**-పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న**
**-ఎంపీ బండి సంజయ్ కుమార్**

**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ (అక్షరం న్యూస్ )**



చొప్పదండి మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి పట్నాల లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ బిజెపి శ్రేణులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ముందుగా దేవాలయానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బినవెని వెంకటేశం, మత్స పారిశ్రామిక పరస్పర సహకార సంఘం చొప్పదండి అధ్యక్షులు పిట్టల వెంకటేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, చేపూరి సత్యనారాయణ, పెరుక శ్రావణ్, రాజన్నల రాజు, మంద శ్రీరామ్, మంద అంజయ్య ,చిల్ల శ్రావణ్ ఎలిగేటి వికాస్, ఉతర్ల సందీప్, చల్ల అనూష్, జీట్ట కుమార్, తాడురి రామక్రిష్ణ, సమరసింహారెడ్డి రెడ్డి,సుధాకర్, గుండేటి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ నార్మ్ గెస్ట్‌హౌస్‌లో అధికారుల సమావేశం

## - ఎన్నికలపై చర్చ

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చు చేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం రాజేంద్రనగర్ లో ని నారం గెస్ట్ హౌస్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా, వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్రా, సెంథిల్ కుమారులతో కలిసి చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ.. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారనే వివరాలను అభ్యర్థులకు తెలియజేశారు. ఖర్చు చేసిన వ్యయంపై మే నెల 3, 7, 11 తేదిలలో ఇన్స్పెక్షన్ ఉంటుందని తెలియజేశారు. ఆ సమయంలో జనరల్ అబ్జర్వర్, వ్యయ అబ్జర్వర్, ఆర్ఓ అందుబాటులో ఉంటారని తెలియజేశారు. అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందనీ తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సివిజిల్ యాప్ సురక్షితమైనదనీ, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదన్నారు. ఇంగ్లీష్ లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించ వచ్చని అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ నియోజక వర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రతి ఒక్కరు సి-విజిల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా మే నెల 12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని సూచించారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగం లోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మే నెల 12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార



ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలైన్ టీంల బాధ్యతలను తెలియజేశారు. కోడ్ ఉల్లంఘించకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు సహకరించాలన్నారు. అభ్యర్థులు పర్మిషన్ కోసం సువిధా పోర్టల్ ని వినియోగించుకోవాలని తెలియజేశారు. రాజకీయ ర్యాలీలు, క్యాంపెయిన్ వంటి కార్యక్రమాలకు 48 గంటలకు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. 7 నియెజక వర్గాలతో కూడిన కార్యక్రమాలకు పర్మిషన్ కోసం ఆర్ఓ పరిధిలో, అసెంబ్లి సెగ్మెంట్ వారిగా ఏఆర్ఓ ల వద్ద నుండే పర్మిషన్ లు తీసుకోవచ్చని తెలిపారు. జర్నల్ అబ్జర్వర్, వ్యయ అబ్జర్ వర్స్, ఆర్ఓ, ఏఆర్ఓ, నోడల్ ఆఫీసర్ అందరి ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. సెలవు దినములలో కాకుండా పని దినాలలో అందరూ అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎన్నికల నోడల్ అధికారులు, అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్కాపూర్‌లో ప్రచారం నిర్వహించిన సీత రంజిత్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ :**
చేవెళ్ల కాంంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని రంజిత్‌రెడ్డి సతీమణి, టీటీడీ బోర్డు సభ్యురాలు సీత అన్నారు. సోమవారం అల్కాపూర్ టౌన్‌షిప్ ఎంజీ పార్క్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంంగ్రెస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో, మణికొండ మునిసిపల్ అధ్యక్షుడు జితేందర్, సీనియర్ కాంంగ్రెస్ నాయకుడు కస్తూరి యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన రఘురాం రెడ్డి..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం కలిశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి.. శాలువా కప్పారు. ఈ సందర్భంగా భట్టి..రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి..ప్రచార సరళిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గెలుపుకు కృషి : పెద్దపులి కిషన్, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డిలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : చెయ్యి చెయ్యి కలిపి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపిద్దామని రంగారెడ్డి ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. గండిపేట్ మండల్ ఖానాపూర్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు సాధించి గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## సులేమాన్‌నగర్ డివిజన్ శానిటరీ సూపర్ వైజర్ మునీరుద్దీన్ పదవీ విరమణ

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : సులేమాన్ నగర్ వార్డు - డెయిరీ ఫామ్ జంక్షన్‌లో శానిటరీ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న మునీర్ ఉద్దీన్ హెల్త్ అసిస్టెంట్ పదవీ విరమణను పురస్కరించుకొని ఆయనను డిప్యూటీ కమిషనర్ రవి కుమార్, తోటి సిబ్బంది సన్మానించారు. ఆయన 1990 సంవత్సరంలో ఎంసీహెచ్‌లో చేరి రెండు సార్లు పదోన్నతులు పొందాడు. ఎటువంటి ఫిర్యాదులు లేకుండానే అతను తన పదవీకాలాన్ని పూర్తి చేశారని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.



## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

**చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గం బరిలో 43 మంది అభ్యర్థులు**
**ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహారణ**
**రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక వెల్లడి**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ :**
పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది. చేవేళ్ళ పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించిన వారిలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మొత్తం 64 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, స్క్రూటినీ సందర్భంగా 18 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. మిగతా 46 మంది అభ్యర్థులలో ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, ఎన్నికల బరిలో 43 మంది అభ్యర్థులు మిగిలారని వివరించారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారిలో దుదేకుల మహ్మద్ ఇమామ్ హుస్సేన్ - స్వతంత్ర అభ్యర్థి, మహమ్మద్ చాంద్ పాషా - స్వతంత్ర అభ్యర్థి, గోపి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి- బహుజన సమాజ్ పార్టీలకు చెందిన వారు ఉపసంహరించుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ రాజేందర్ కుమార్ కటారియా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, నామినేషన్లు వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ :**
కేసీఆర్ గారు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కెసిఆర్ దేనని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. ఎంపీ ఎలక్షన్లో భాగంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్న గారి ఆదేశానుసారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్తో నే సాధ్యమన్నా రు. కెసిఆర్ చేసిన అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ప్రీతం రాజ్, పీర్లపల్లి నవీన్ కుమార్, సుబ్బారావు, బిటి శ్రీనివాస్, యాదమ్మ యాదవ్, సయ్యద్ ముజామిల్, సుల్తానా, సుజాత, ఉమా రెడ్డి, సత్య, శ్రీనివాస్, బండ్ల నరేందర్, దేవదాస్, యశోద, మంజుల, కోరని శ్రవణ్, మలాకి కిరోసిన్ రాజు, బబ్లు, కమల్, సాయికిరణ్, సుజాత, అండాలు, రజియా, వసంత, అశ్వక్, హుమార్ ఖాన్, నరేష్, ధోని, రాజు గౌడ్, నరేష్, చందు, కావాలి గిరి, పట్నం నరేష్, నరేష్, సాయి గౌడ్, తపోజిల్, బి రాజేష్ కుమార్, రాంబాబు, మహేందర్, సాయికిరణ్, బంటి, ప్రమోద్, రాఘవేంద్ర, సతీష్, ధోని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమికుంటలో గడప గడప కి బీజేపీ నాయకుల ప్రచారం

**-ఎంపీ గా బండి సంజయ్ గెలుపు కొరకు**
**-గడప గడప కి బీజేపీ శ్రేణుల ప్రచారం**

**చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో కరీంనగర్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కి మద్దతు గా సోమవారం రోజు డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించి మరొక్క సారి నరేంద్ర మోడీ నీ ప్రధానమంత్రి నీ చెయ్యాలి అని గ్రామం లోని మి యొక్క అమూల్యమైన ఓటుని కమలం పువ్వు గుర్తు మీద వెయ్యగలరు అని కోరినారు.ఈ ప్రచారం లో ఎంపీటీసీ సభ్యులు తోట కొటేశ్ పటేల్,బూత్ అధ్యక్షులు కంకణల సాయివరుణ్ రెడ్డి . కైరీ రామకృష్ణ,.మాజీ వార్డ్ సభ్యులు సత్తు పర్శరామ్.నాయకులు ఉరడి విటల్,నెల్లి అనిల్,వెల్మరెడ్డి మహేందర్ రెడ్డి.కంకణల సుధాకర్ రెడ్డి.సత్తు సంజీవ్.శ్రీరామ్.రవి.సాగర్ లు పాల్గొన్నారు.



## దేశంలోనే హైట్రిక్ ప్రధానిగా మోడీ గెలవబోతున్నాడు

**మోడీ హయాంలో దేశ చరిత్రలోనే ఒక్క బాంబు బ్లాస్ట్ కానీవ్వని ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం**
**వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్**



**కొడకండ్ల,ఏప్రిల్29(అక్షరం న్యూస్ ):**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో మరియు రామవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మళ్లీ హైట్రిక్ ప్రధానిగా మోడీ గెలువబోతున్నాడని,మోడీ పాలనలో దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని,మోడీ తన సర్కార్ లో మహిళలకు పెద్దపీట వేశారని,నన్ను గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, కార్యకర్తలు నా గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించాలని,
కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని,కాంగ్రెస్ హామీలను నమ్మి మళ్లీ మోసపోవద్దని,40 సంవత్సరాలు రిజర్వేషన్ ఫలాలు అనుభవించి ఏ ఒక్క దళిత నాయకుడిని ఎదగనియకుండ అనగతొక్కిన చరిత్ర కడియం శ్రీహరిదని,కాంగ్రెస్ కి ఓటు వేసి ఆగం కావొద్దని,వరంగల్ గడ్డ మీద బిజెపి జెండా ఎగురవేయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ లేగ రామ్మోహన్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీమాన్, మండల పార్టీ అధ్యక్షుడు ఉపేందర్,జిల్లా అద్యక్షులు రంగు రాము,దొంగరి మహేందర్, నాయకులు మాదసి వెంకటేష్,జిల్లా కార్యదర్శి సోమన్న,అసెంబ్లీ కో కన్వీనర్ కోఠి,పిచ్చి రెడ్డి,సామ్రాట్ నాయకులు శ్రీను,హరిబాబు,సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కరీంనగర్ /చిగురుమామిడి /ఏప్రిల్29(అక్షరం న్యూస్)**
చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్తు ప్రభుత్వ పాఠశాల 2007-2008 సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.ఎన్నో సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.పాఠశాలలో గడిపిన స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు బాగోగులు తెలుసుకొని ఆప్యాయంగా గడిపారు.
ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్య బోధనలు నేర్పిన విద్యార్థులు జీవితంలో మంచి స్థాయికి వెళ్లడమే తమకిచ్చే గురుదక్షిణ అని అన్నారు.మంచి స్థాయిలో జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.తమకు విద్య బోధనలు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమన్నారాయణ, రామ్ రెడ్డి, ఆనందం, కనకయ్య, వలి, లక్ష్మయ్య, కనుకయ్య, జమున, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : సీతా రంజిత్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ :**
మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శివపురి కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. టిటిడి బోర్డు మెంబర్ సీతా రంజిత్ రెడ్డి పాల్గొని ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా సీతా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రజలు బీజేపీ, బీఆర్ ఎస్‌లకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ప్రజలు నాయకత్వ మార్పును కోరుకుంటున్నారన్నారు. కేసీఆర్, మోడీలు ఇద్దరు ఒకటేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, స్థానిక కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్, కౌన్సిలర్ పురుషోత్తం, లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సతీష్, ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, శ్రీనివాస చారి, సాయి రెడ్డి, రాజు, శరత్, ఇందిరా, ప్రభావతి, సావిత్రి, రమాదేవి, మాధవి, పద్మ, శ్రీనివాస్, శ్రవణ్, జగదీశ్వర్, జలాలుద్దీన్, సబిర్, ఇతర స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌ది విధ్వంసం.. మాది సంక్షేమం

**- కాళేశ్వరం పేరుమీద లక్షల కోట్ల దోపిడీ చేశారు...**
**- ఆగమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నాం..**
**- ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తా మంత్రి: పొంగులేటి**
**- పాల్వంచలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ప్రచార సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఏప్రిల్.29/ అక్షరం న్యూస్: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి అప్పగించారని, ఆగమైన ఆర్థిక వ్యవస్థను ప్రజా సంక్షేమం కోసం మా ప్రభుత్వం గాడిన పెడుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ..పాల్వంచ లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి అయ్యప్పస్వామి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ.7 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థికంగా కేసీఆర్ దెబ్బ తీశారని అన్నారు. అయినా.. లోటు ను సరిచేస్తూ ప్రజల కోసం ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం పేరుమీద లక్షల కోట్ల దోపిడీ చేశారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టు పేరుతో లూటీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్లుగానే గ్యారంటీల అమలను మొదలు పెట్టామని, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీని రూ.10 లక్షలకు పెంచడం, రూ.500కే గ్యాస్ సిలండర్ అందించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంను 36 లక్షల కుటుంబాలకు అందిస్తున్నామన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమలు, ప్రాజెక్టులు ఆరోజు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసినవేనని అన్నారు. రఘురాం రెడ్డి ప్రజలకు అండగా నిలుస్తారని, గొప్ప విజయాన్ని అందించాలని కోరారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రత ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని... రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రజా సేవ చేసేందుకు పోటీ చేస్తున్న రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కేసీఆర్ మాయమాటలు, కల్లబొల్లి కబుర్లు ఎవరూ నమ్మొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



కొడకండ్ల,ఏప్రిల్29(అక్షరం న్యూస్):
కొడకండ్ల అంగన్వాడీ కేంద్రంలో సోమవారం రోజున గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్నారులకు 1,2,3,6 అంగన్వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్న ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.డబ్ల్యు.ఓ జయంతి,సూపర్ వై జర్ సరళ పాల్గొని మాట్లాతు గర్భిణీ స్త్రీలు,బాలింతలు మరియు పిల్లలకు అంగన్వాడీ సెంటర్లు ఒక వరమని,ఎంతోమంది అంగన్వాడీ సెంటర్లలో లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ తమ ఆరోగ్యాన్ని కాపాడు కుంటున్నారని అన్నారు.అదే విధంగా ఈ వీడ్కోలు కార్యక్రమంలో పిల్లలను పట్టభద్రులుగా అలంకరించి సర్టిఫికెట్లు అందజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఒక తల్లి మాట్లాడుతూ తనకు కవలలు పుట్టారని బరువు తక్కువతో పుట్టడం వలన చాలా ఇబ్బందులు పడ్డామని అంగన్వాడీలో లభించే పౌషికాహారం వలన వారి బరువు పెరగడంతో పాటు వారి ఆరోగ్యం కుదుట పడిందని సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం పిల్లల ఆటల,పాటలతో తల్లిదండ్రులు మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మహమూద,సరిత,ఉప్పలక్ష్మి, మంజులఆయాలు యాదమ్మ, ఎల్లమ్మ,శారదా మరియు తల్లులు, గర్భిణీలు,బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బిజెపి బహిరంగ సభకుతరలి వెళ్లిన తల్లాడ బిజెపి కార్యకర్తలు..



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)
భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపే లక్ష్యంగా సోమవారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరుగు భారీ బహిరంగ సభకు భారతీయ జనతా పార్టీ అఖిలభారత జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా , రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, అభ్యర్థి తాండ్ర వినోదరావు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ ని వీరంరాజు జిల్లా నాయకులు మున్నా మిశ్రాపాల్గొనే బహిరంగ సభకు తల్లాడ మండలం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు వెళుతున్నప్పటి కార్యక్రమం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు తో పాటుగా నాయకులు చల్ల నాగులు గాధె కృష్ణారావు రాయల రమేష్ సంగీతం సాయి చంద్ చౌడ నాగేశ్వరరావు తరలి వెళ్లారు.

## విదేశీ విద్య స్టడీ సెంటర్ బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)
ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు చేతుల మీదుగా విదేశీ విద్యకు సంబంధించిన ' మై డ్రీమ్ అబ్రాడ్ ' స్టడీ సెంటర్ బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది. పేద వర్గాలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలని, ఖమ్మం లో ఇందుకు సంబంధించి స్టడీ సెంటర్ ప్రారంభించిన నిర్వాహకులను ఈ సందర్భంగా నామ గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ యజమాని పెద్దప్రోలు మధుకుమార్, నామ భవ్యతేజ, సాయిరామ్, రావులపల్లి అవినాష్, సరిపూడి గోపీ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి అమృత ప్పకు నివాళులు అర్పించిన టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం/ వైరా ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)
వైరా మండలం అష్టగుర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి అమృత ప్పకు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అతని దశదినకర్మ లో పాల్గొని వారి కుమారులైన గాలి రాజీవ్, గాలి ప్రకాష్ ను మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటదని తెలియజేసి గాలి అమృతప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు నివాళులు అర్పించారు.వారితోపాటు అష్టగుర్తి గ్రామమాజీ సర్పంచ్ ఇటుకల.మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డను ఆశీర్వదించండి..





- **పార్టీలకతీతంగా పని చేశా..**
- **గిట్టుబాటు ధర కోసం పార్లమెంట్ లో కొట్లాడా...**
- **నాపై బయటి వ్యక్తిని పోటీకి పెట్టారు..**
- **ఖమ్మం డిఆర్డీఏ కూరగాయల మార్కెట్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం**

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)
నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను... మీ వాడిని... ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ...ఇక్కడే రూ లకు రోజు కూలీగా పని చేసినోడిని... మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు.
ఖమ్మం డిఆర్ డీఏ వద్ద ఉన్న కూరగాయల సముదాయాన్ని సోమవారం ఉదయం సందర్శించి, కూరగాయల రైతులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలకతీతంగా పనులు చేసిన తనను దీవించాలన్నారు.ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, ఏ కష్టమొచ్చినా ఆదుకునే తనను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తన మీద బయటి నుంచి తీసుకువచ్చి పోటీకి పెట్టారని, తాను మీ వాడినని, జిల్లా బిడ్డనని పేర్కొన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు పంపితే పార్లమెంట్ సాక్షిగా జిల్లా గొంతుకనై కేంద్రంతో కొట్లాడి, నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపాలని కోరారు. రైతు బిడ్డను కనుకనే కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు పార్లమెంట్ సాక్షిగా అడ్డుకున్నానని చెప్పారు. వాటిని వెనక్కి తీసుకునేంత వరకు కేంద్రంతో కొట్లాడానని తెలిపారు. రైతుకు కనీస గిట్టుబాటు మద్దతు ధర కోసం పార్లమెంట్ ను స్తంభింపజేసినట్లు తెలిపారు.క్షేత్ర స్థాయిలో గడప గడపకు వెళ్లి తలుపు తట్టి, కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది





**కరీంనగర్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు**

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)
గంభీరావుపేట మండల కేంద్రంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో కరీంనగర్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ.దేశ సమగ్రతను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని నేను కేకే మహేందర్ రెడ్డి ఇద్దరం టిఆర్ఎస్ పార్టీలో కలిసి పనిచేశాం.మ ఇద్దరినీ కెసిఆర్ కుటుంబ సభ్యులు నయవంచనకు గురి చేశారు అవసరం ఉన్నంతవరకు ఉపయోగించుకొని చివరికి ఇద్దరినీ బలి పశువులను చేశా పార్లమెంట్ ఎన్నికలు పూర్తవగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ,మహాలక్ష్మి కింద రూ.2500 మహిళలకు,వర్షాకాలంలో వరి రైతులకు రూ.500 బోనస్,ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు,అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జీఎస్టీ ని 12 శాతానికి తగ్గించి సామాన్యులకు నిత్యవసరాలు అందుబాటులోకి తెస్తాం.అని పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందనీ,ఎవరబ్బ సొమ్మని 11 లక్షల కోట్ల ప్రజాధనాన్ని అంబానీ అదానిలకు మోడీ దారదత్తం చేశాడు..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి పైసా దోచుకున్న వారి కడుపులో నుండి బయటికి కక్కిస్తాం.నల్ల చట్టాలు తెచ్చి 750 మంది రైతుల ప్రాణాలను తీసిన మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది.20 కోట్ల ఎంపీ డాట్స్ నిధులను మురగబెట్టే బదులు ఇలాంటి మారు మూల ప్రాంతాలను అభివృద్ధిచేయడంచేతకానిదద్దమ్మ.బండిసంజయ్.జోగులాంబ,భద్రాద్రి, రామప్ప ఆలయాలకు బిజెపి ప్రభుత్వం ఒక్కొక్క గుడి అభివృద్ధికి 100 కోట్లు కేటాయించింది.ఇక్కడ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఒక్క టెంపుల్ అభివృద్ధిపైనా దృష్టి పెట్టలేదు.దేవుడి ఫోటో పెట్టుకొని ఓట్లు అడగడానికి సిగ్గనిపించడం లేదా అని మండి పడ్డారు.ఇ కార్యక్రమ%శీ%లో మండల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు

## వివాహ కార్యక్రమం లో పాల్గొన్న చిన్న నాటి స్నేహితులు



మద్నూర్ / ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )
మద్నూర్ మండల కేంద్రానికి చెందిన నారాయణ కూతురు పెళ్లి కార్యక్రమం లో చిన్న నాటి నారాయణ క్లాస్మేంట్స్ పాల్గొన్నారు. మద్నూర్ మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల నుండి చిన్ననాటి స్నేహాతులు తోటి స్నేహితుని యొక్క కుమార్తె పెళ్లి కార్యక్రమం బోధన్ లోని అప్నా ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన వధువు, వరుపునికి ఆశీర్వాదలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గంగారాం నడిపి , అంతేశ్వర్, రుచిక రమేష్, సక్కర్లావార్ రాజు , గండ్లవార్ రవి, సత్య బాబు, ఇరన్న , తదితరులు పాల్గొన్నారు.




## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యం లో లాప్టాప్ కు ఆర్థిక సహాయం..

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)
వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అద్వర్యం లో రీజన్ చైర్ పర్సన్ లయన్ లగడపాటి ప్రభాకరరావు పుట్టినరోజు సందర్భం గా ఎంసిఏ చదువుతున్న విద్యార్థి గొల్లపూడి కి చెందిన చేపలమడుగు బెన్ని కు లాప్టాప్ కు లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గారు మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ లు అందజేయటం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిఎం టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు , తోటకూర శ్రీకాంత్ , గంగవరపు కిషన్ , జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

# వెల్దిలో అంగరంగ వైభవంగా బీరప్ప-కామరాతి దేవతల కల్యాణం

**కళ్యాణాన్ని తిలకించిన భక్త జనం**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 29: మండలంలోని వెల్ది గ్రామం లో కురుమల ఆరాధ్యదైవం బీరప్ప- కామరాతి దేవతల కల్యాణాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. బీరప్ప పండగతో గోవులు, గొర్రెలు, మందలు, పంటలు విరివిగా పండి అష్టశ్వర్యాలు సిద్ధిస్తాయని కురుమలు బావిస్తారు. సుమారు 40 ఏళ్ల తర్వాత కురుమలు ఐక్యతగా గ్రామ పాఠశాల సమీపంలో నూతనంగా ఆలయాలను నిర్మించి వారం రోజుల పాటు బీరప్ప ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయం ముందు బీర్నోళ్ల మంత్రోచ్చారణాల మద్య పటం వేసి కనులపండువగా బీరప్ప-కామరాతి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. కురుమ దంపుతులు బీరప్ప దేవుడి కాళ్లు కడిగి ఆయురారోగ్యాలతో జీవించేలా సల్లంగా సూడయ్యా అంటూ వేడుకున్నారు. వందలాది మంది భక్తులు వివిద గ్రామాల నుంచి బీరప్ప- కామరాతి కల్యాణాన్ని తిలకించేందుకు హాజరయ్యారు. ప్రతి ఇంటి నుంచి ఆడపడుచులు, బందువులు, ఇంటిల్లి పాది బీరప్పకు మొక్కులు చెల్లించుకున్నారు, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన వందలాది బంధుమిత్రులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది, మే 2 వరకు నిర్వహించే ఉత్సవాలు శంకుతీర్థంతో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు, గొల్ల కురుమలకు చెందిన గొర్రెలు మేకలకు సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించే సలహాలు సూచనలు చేసే మండల పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ రెడ్డిని కురుమ సంఘం నాయకులు గొంగళితో ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో పెద్ద కురుమ వడకం ఉప్పలయ్య, దేవర కొమురయ్య, మాయా పర్వతాలు, పాశం యాదగిరి, రాగుల అశోక్, రాగుల ఎల్లయ్య, మాళ్ల మధు,దేవర శీను, కేమిడి మల్లేష్,వీరస్వామి,పాశ%శీ% మధు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు బూటకపు హామీలు..

- కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే కొనసాగుతున్నాయి...
- బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఒక్క అవకాశం కల్పించండి...
- 2వ ఇంక్లైన్ ఎన్నికల ప్రచారంలో మాజీ,మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్...



జ్యోతి నగర్ ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత మొదలైందని, ప్రజలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం 2వ ఇంక్లైన్ లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణి కార్మికులను కలిసి ఒక అవకాశం ఆయన ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు బూటకపు హామీలని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే ఇంకా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని తెలిపారు. సింగరేణి కార్మిక సమస్యలు తెలిసి గుర్తిస్తాయి అవగాహన కలిగిన వ్యక్తిగా తనను ఆదరించాలన్నారు. హైదరాబాద్ కు చెందిన వీకెండ్ నాయకులకు సింగరేణి సమస్యలపై ఎలాంటి అవగాహన ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. సింగరేణి కార్మికుడిగా స్థానికుడిగా ఒక్క అవకాశం కల్పిస్తే కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తానని ఆయన కార్మికులను కోరారు. సింగరేణిలో పోయిన డిపెండెంట్ ఉద్యోగాలను తీసుకువచ్చి మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడుతానన్నారు. హైదరాబాద్ నాయకుల వల్ల ఎటువంటి అభివృద్ధి జరగదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా రేవంత్ రెడ్డి కనీస అవగాహన పరిజ్ఞానం లేకుండా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికి నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలనే కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు స్వచ్ఛందంగా ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ వారి సమస్యలను వివరిస్తున్నారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ కు చెందిన కార్పొరేట్ నాయకులకు కార్మికుల సమస్యలు ఎలా తెలుస్తాయని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుడి బిడ్డగా కార్మికులు ఆదరించి ఒక అవకాశం కల్పించాలని కొప్పుల ఈశ్వర్ కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రామ్మూర్తి పర్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు .

# కోమల్ల ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 29: మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఆస్పత్రిని డిఎంహెచ్ఓ హరీష్ రాజ్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిఎంహెచ్ఓ తనిఖీ చేశారు ఆస్ప త్రి రికార్డులను పరిశీలించి, నెలవారీ సెక్టర్ మీటింగ్ కు ఎఏన్ఎంలు ఇతర సిబ్బందితో ఏర్పాటు చేసి వేసవి కాలంలో వడదెబ్బ తగులకుండా ప్రజలను అప్రమత్తం చేసే సూచనలు, సలహాలను సిబ్బందికి వివరించారు. శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించాలని కోరారు, ఇటీవల చేపట్టిన బిల్డింగ్ మరమ్మతు పనులను పరిశీలించారు, వైద్యాధికారి డాక్టర్ మధుకర్ యాదవ్, సిహెచ్ఓ సీనా రాణి, ప్రమీల, ల్యాబ్ టెక్నిషియన్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి రామగుండంలో మరో 76 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ



జ్యోతి నగర్ ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ భారతదేశంలోనే అతిపెద్ద ఫ్లోటగ్ సోలార్ పవర్ స్టేషన్ కలిగిన రామగుండం ఎన్టిపిసి రిజర్వాయర్లో మరో 76 మెగావాట్ల ఫ్లోటింగ్ స్టేషన్ నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఇదే రిజర్వాయర్లో గత ఆరు సంవత్సరాల క్రితం 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ నిర్మించి ఉత్పత్తి చేపట్టారు. ఎల్ అండ్ టి కంపెనీకి ఈ పనులు చేపడుతోంది. ఎన్టిపిసి రామగుండంలో ప్రస్తుతం ఉన్న 110 మెగావాట్ల సోలార్ ఎనర్జీకి అదనంగా 76 సోలార్ ఎనర్జీని జోడించబోతోంది.29.04.2024న %భూజ% రామగుండంలో 176 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ భూమి పూజ .కార్యక్రమంలో రామగుండం ఎగ్జక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు జనరల్ మేనేజర్లు ఏకే త్రిపాటి, సహా. అనిల్ కుమార్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు ఎంం జె నాయుడు కార్యదర్శి శ్రీనివాస్ గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి కృష్ణయ్య.కార్యదర్శి రాజేశ్వర్. ఈజీ ఎం ఎస్ ఆర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్లో 56 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ మరియు 120 మెగావాట్ల గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించబడింది.

# జవహార్ నగర్ లో జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం

**పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి...**



జవహర్నగర్, అక్షరంన్యూస్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు డివిజన్ లలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మ రెడ్డి గెలుపుకై ఇంటింటికి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ పాదయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నగర్ లో ఓటు అడిగే హక్కు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు లేదని, నేను మంత్రి గా ఉన్నప్పుడే అన్ని విధాలుగా జవహర్ నగర్ అభివృద్ధి చేశానని, అందువల్లనే బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందని మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని, సీఎం రేవంత్ రెడ్డికి అడ్మినిస్ట్రేషన్ కూడా సరిగా చేయడం రావడం లేదని మంత్రి మల్లారెడ్డి ఎద్దేవ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్నారని, ప్రజలు మళ్లీ టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని చూస్తున్నారని, రాబోయే ఎంపీ ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.

# కొప్పుల ఈశ్వర్ పట్ల అదే సానుభూతి అడుగడుగునా ఆప్యాయంగా పలకరిస్తున్న ఓటర్లు



జ్యోతి నగర్ ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రాష్ట్ర మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంటు భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పట్ల రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. సోమవారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ ఏరియాలో పర్యటించిన ఆయనకు అడుగడుగునా ఓటర్లు ఆప్యాయంగా పలకరించారు. మేడారంలో ఎమ్మెల్యేగా పనిచేసే మంచి సౌమ్యునిగా పేరు తెచ్చుకున్న ఈశ్వర్ పార్లమెంట్కు పోటీ చేయడం పట్ల జనం హర్ష వ్యక్తం చేశారు. పార్టీని విడిచిపెట్టకుండా కష్టకాలంలో కూడా పార్టీకి వెన్నంటి ఉంటూ తన నిజాయితీని ప్రకటించుకుంటున్న ఈశ్వర్ పట్ల స్థానికుల్లో అభిమానం పెరుగుతోంది. మేడిపల్లి సెంటర్లోని ప్రతి జ్యూస్ సెంటర్లో టీ షాప్ లో జనరల్ స్టోర్ లలో ఆయనకు స్వాగతం లభించింది. ఆయన వెంట రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ కార్పొరేటర్లు రమణారెడ్డి కృష్ణవేణి కుమ్మరి శ్రీనివాస్ దుర్గాప్రసాద్ వీరాలాల్ శంకర్ గౌడ్ కె. వి చందు తదితరులు పాల్గొన్నారు .

# కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలి

- వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కావ్య గెలుపు ఖాయం
- జనగామ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 29: వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య అత్యధిక మేజార్టీతో అఖడ విజయం సాధిం చడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ ఉపాద్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షత వహించగా జగదీష్ చందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కడియం కావ్యకు అత్యధిక మేజర్టీ తీసుకరావడానికి కార్యకర్తలు, నాయకులు సమయ్యయంతో సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో బూత్ కమిటీ సభ్యులు. సమన్వయ కమిటీ సభ్యులతో పాటు మహిళా సంఘం నాయకులు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలతో పాటు త్వరలో అమలు చేయబోయే పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు కార్యక్రమంలో జెడ్పిటిసి బొల్లం అజయ్ (మణికంఠ) మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్, లావణ్య రెడ్డి, నాయకులు మహమ్మద్ భాషమియా, రాపోలు రామ్మూర్తి, నామాల బుచ్చయ్య, మహమ్మద్ షబ్బీర్ మియా, పో రెడ్డి లక్ష్మీ ప్రభాకర్, బొల్లేపల్లి మంజుల,నీలం యువరాజ్, కొలిపాక మల్లేష్,మంద రమేష్, అల్లిబిల్లి కృష్ణ, పృద్వి, వడ్లకొండ శివప్రసాద్,మల్కాపురం లక్ష్మయ్య, చెంచు రమేష్,తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక



జ్యోతి నగర్ ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని చౌరస్తాలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిటి బాలరాజు ఆధ్వర్యంలో పిట్టల వెంకటి, మద్యలో వెంకన్న రమేష్, నూకల యుండయ్య, లక్ష్మీనారాయణ, ఎరుకల లింగమూర్తి, సోనాల వెంకటి, మద్దెల శ్రీనివాస్, దాసరి రమేష్, శంకరన్న నల్లి శంకర్, అప్పుల పోశం, డి సంజీవరావు, నంది నాగేష్, వేముల కొమురయ్య 50తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారడిలలో 5 పథకాలు అమలు చేయడం జరిగింది, లిపెద్దపల్లి పార్లమెంటు ఎన్నికలు మే 13నలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాక వెంకట స్వామి వారి మనుమడు లిగడ్డం వంశీకృష్ణలి ని ప్రతి కార్యకర్త పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించగలరు, పార్లమెంట్ ఎన్నికల తర్వాత మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్థానం లేదు

- కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి గెలుపు ఖాయం, కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు శ్రమించాలి
- బూత్ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్.కె.సాబీర్ పాషా



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.29/ అక్షరం న్యూస్: మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మరోసారి గద్దెనెక్కేందుకు కుంట్ర చేస్తున్న బిజెపికి తెలంగాణలోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ స్థానంలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ మీటింగ్ హాల్లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ బూత్ కమిటీ సభ్యులు, భాద్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల పొత్తును జనం ఆదరిస్తున్నారని, కాంగ్రెస్, కమ్యూనిస్టులవైపే జిల్లా ప్రజానీకం ఉన్నారని ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని, అవే ఫలితాలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీది ఈడీ, ఐటి, కార్పొరేట్ శక్తుల బలమని ఇండియా కూటమిది ప్రజా బలమన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, వేర్వేరుగా పోటీ చేస్తున్నప్పటికీ వారి మధ్య అంతర్గ ఒప్పందం కుదిరిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గద్దెనెక్కితేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపుకోసం సిపిఐ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, బిజెపి, బిఆర్ఎస్ ఫైఫల్యాలని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యుల కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్లను సందర్శించిన ఆర్డీవో గంగయ్య



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గుంపుల జీలకుంట గ్రామాలలో పోలింగ్ బూత్లను పరిశీలించిన ఆర్డిఓ బొద్దుల గంగయ్య ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు అదేవిధంగా ఎన్నికలవేళ పోలింగ్ బూత్లలో సరి అయినటువంటి వెలుతురు కరెంటు తాగేందుకు మంచినీరు ఏర్పాటు చేయాలని అన్నారు కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న గిరిధర్లు రాజేందర్ నర్సింగ్గం ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి తెప్పవార్ తుకారాం



మద్నూర్ /ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహిరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం అల్లా దుర్గ విశాల జనసభకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సభకు బీజేపీ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలనీ మద్నూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు తుకారాం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. తేది ఏప్రిల్ 30 నా అల్లదుర్గ వద్ద బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ విజయ సంకేతం కొరకు అల్లదుర్గ విశాల జనసభ కేంద్రకృతం కావాలని కోరారు. జహిరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని నియోజక వర్గాలు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, అందోల్, నారాయణఖేడ్, జహిరాబాద్ నియోజక వర్గ ప్రజలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు నరేంద్ర మోడీ సభకు చేర్కొని ప్రధాని మోడీ సూచించే సూచనలు, సలహాలను పాటించి బిబి పాటిల్ విజయం లో భాగస్వామ్యం కావాలని కోరారు.

## జిఎస్టి కోఆర్డినేటర్ గా వుండ్రు శ్యాం బాబు

### జోన్ చైర్మన్ లు గా పెనుగొండ ఉపేందర్ రావు ఉండ్రు వరలక్ష్మి





ఖమ్మం/ వైరా ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ సీనియర్ మెంబెర్ ఉండ్రు శ్యామ్ బాబుకు జిల్లాలో ఉన్నత పదవి లభించింది. 320%జు% జిల్లా జిఎస్టి కోఆర్డినేటర్ గా ఖమ్మంలో జరిగిన 14వ జిల్లా కన్వెన్షన్ లో గవర్నర్ గా ఎలెక్ట్ అయిన యారాల ప్రభాకర్ రెడ్డి నియమించారు. 320%జు% రీజియన్ లో వైరా లయన్స క్లబ్ కు చెందిన పెనుగొండ ఉపేందర్ రావుకు వైరా గ్రేట్ విజన్ క్లబ్ కు చెందిన ఉండ్రు వరలక్ష్మి కి జోన్ చైర్మన్ లుగా రీజియన్ చైర్మన్ గా డి పి సి రావు కు పదవులు లభించాయి. జిల్లాలో క్యాబినెట్ సెక్రటరీగా డిస్టిక్ చైర్ పర్సన్ గా జిఎంటి కోఆర్డినేటర్ గా అనేక పదవులునిర్వహించిన ఉండ్రు శ్యామ్ బాబుకు జీఎస్టీ కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల వైరా లయన్స్ క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జోన్ చైర్మన్ లు గా పదోన్నతి లభించటం పట్ల రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా మహిళా కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి తోటకూర శ్రీకాంత్ వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు గజ్జల కృష్ణమూర్తి చింతలపూడి వెంకటేశ్వర రావు చింతో జు నాగేశ్వరరావు అబ్బూరి రమేష్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ గంగవరపు కిషన్ రాయి కొమ్మినేని శివప్రసాద్ నాగేశ్వరరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## జహిరాబాద్ ఎంపీ సీటు బిబి పాటిల్ గెలుపు ఖాయం ప్రసన్నజిత్ కాలే



మద్నూర్ / ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహిరాబాద్ ఎంపీ సిటు బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపు ఖాయం అని బీజేపీ పార్టీ సీనియర్ యువ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న జిత్ కాలే తెలిపారు. ప్రత్యకంగా జహిరాబాద్ ఎంపీ సిటు తో పాటు రాష్ట్రంలో ఉన్నటువంటి 17 సిటు లలో బీజేపీ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలుపొందటం జరుగుతుందని తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో జహిరాబాద్ పార్లమెంట్ పరిధి అల్లదుర్గ విశాల జన సభకు ప్రచారా భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ కార్యక్రమం బీజేపీ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో వచ్చి విజయ వంతం చేయాలనీ కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, బి. ఆర్. ఎస్. కాంగ్రెస్ పార్టీ యొక్క వైపల్య లను సభ ద్వారా తెలియ జేయడం జరుగుతుందని తెలిపారు. బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ మూలంగా జహీరాబాద్ సెగ్మెంట్లో ఎన్నో వేల కోట్ల రూపాయలతో నూతన బిటి రోడ్లు, హైవేలు వేసి రాష్ట్ర ప్రజలకు సౌకర్యాలు, సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు . మరోసారి మే 13 న ముక్తాకంఠం తో కమలం పువ్వు కు ఓటు వేసి బిబి పాటిల్ కు భారీ మెజారిటీ అందించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని కురుమ, యాదవులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..

### డిసిసిబి డైరెక్టర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కేంద్ర మంత్రివర్యులు సురేందర్ రెడ్డి తనయుడు, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు రామ సహాయం రఘురాం రెడ్డి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత కురుమ యాదవుల పై ఉందని డిసిసిబి డైరెక్టర్, జిల్లా అఖిలభారతయాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు నెలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన యాదవ కురుమ ముఖ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యాదవ కురుమలకు 1993 వరకు ఎలాంటి గుర్తింపు లేదని, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంత్రి రఘువీరారెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం దారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, 2006లో గొర్రెల పెంపకం దారులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, రుణాలు మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనాడు మనం కాస్తో కూస్తో ప్రభుత్వాల నుండి గుర్తింపు వచ్చిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యపడిందని, గత ప్రభుత్వం గొర్రెల పథకం మొదటి విడతలో లక్షా పాతిక వేల రూపాయలు ఇస్తామని చెప్పి, అధికారులు దళారులు ముఖ్య నాయకులు కలిసి ట్రాన్స్ పోర్ట్ వెహికల్ కి తప్పుడు నెంబర్లు చూపించి ఇవ్వకుండా ఇచ్చామని మోసం చేయడం జరిగిందని, ప్రభుత్వం మారిన తర్వాత ఈ వ్యవహారం బయటపడిందని, ఈ విషయంలో డైరెక్ట రేట్ లోని నలుగురు అధికారులను అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని, కేసు పెండింగ్ లో ఉండటం వలన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ఇవ్వలేకపోవడం జరిగిందని, మళ్ళీ మనం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని మన సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అందుకే కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని గెలిపించు కోవలసిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. యూనియన్ మాజీ డైరెక్టర్ మల్లె పోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములుయాదవ్,మండే వెంకటేష్, రవి, శేఖర్, లిక్కి హనుమంతరావు, చిలకల భూషయ్య, మన్నే రవి, మన్నే కోటేశ్వరరావు, మారుతి కోటి, మేకల శ్రీను, రెడ్డి బోయిన నవీన్, ఎర్రబోయిన నరసయ్య చిలకల లింగయ్య, బాలిని శ్రీశైలం పల్లెబోయిన శ్రీనివాస్, మన్నే శ్రీను, మెట్టెల నాగేశ్వరరావు, చిలకల ఎర్రయ్య పేరం నరేష్ చిలకల నగేష్, పరిటాల వలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి




### ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.29/ అక్షరం న్యూస్‌బీ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ హాలులో జిల్లాలోని ఏఆర్ఓలు, ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎఫ్ఎస్టి టీమ్లు, ఎస్ఎస్ టి టీంలు, వివిఎస్ టి టీంలు, మున్సిపల్ కమిషనర్లు, మరియు పోలీస్ సిబ్బందితో ఎన్నికల ఏర్పాట్లు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌళిక వసతులు, దివ్యాంగుల కోసం చేసిన ఏర్పాట్లు, త్రాగు నీటి సౌకర్యం, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం ఉన్నదా లేదా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృశ్య ప్రతి పోలింగ్ కేంద్రం ముందు విధిగా షామియానాలు మరియు త్రాగునీరు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హకు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎవరైనా అలసత్వాన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు ఎన్ కోర్ యాప్‌లో ఎంట్రీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజువిధులు నిర్వహించే సిబ్బంది కి త్రాగునీరు, భోజనాల ఏర్పాట్లు అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా మాత్రమే ప్రిసైడింగ్ అధికారి పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను తరలించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరుగుతున్న పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముందుగా ఎన్నికల పోలింగ్ కేంద్రాలు నిర్వహించే పాఠశాలల్లో త్రాగునీరు, ఫ్యాన్లు తదితర మౌలిక సదుపాయాలను సత్వరమే పూర్తి చేసి నివేదికలను అందించాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవోలు మధు, దామోదర్, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారు...

- ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలి ..
- ఓట్ల కోసమే బిజెపి ఎస్సీ వర్గీకరణ డ్రామా
- మాదిగల వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్ ను బొంద పెట్టాలి..
- కాంగ్రెస్ నేత డాక్టర్ కోటా రాంబాబు



ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

జిల్లాలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోట అని మాదిగలు మరోసారి నిరూపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక దళిత ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసేందుకు బిజెపి, కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తోందని విమర్శించారు. బిజెపిలో ఏనాడు దళితులకు ప్రాధాన్యత నివ్వలేదని, రాష్ట్రపతులను సైతం దేవాలయాల గేటు కూడా తాకనివ్వని దారుణమైన చరిత్ర బిజెపిదని విమర్శించారు. బిజెపి నర నరాల్లో దళిత వ్యతిరేక భావజాలం ఉంటుందని అన్నారు. మహనీయులు త్యాగాలకనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తాం, రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న బిజెపికి ఈ ఎన్నికల్లో దళితులు, మాదిగ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ఆర్థిక భారాలను మోపినటువంటి బిజెపిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు దళిత సామాజిక వర్గానికి ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసీ, రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మను మోసం చేసిన కేసీఆర్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. లౌకిక వాదాన్ని మరచి మతపరమైన గొడవలకు దారితీసే బిజెపిని ఓడించి రాహూల్ గాంధీ నీ ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లా కంచుకోట అని గుర్తించి జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. వున్న ఏడు నియోజకవర్గాలు కాంగ్రెస్, కాంగ్రెస్ మిత్ర పక్షమైన సీపీఐ పార్టీ ఎమ్మెల్యేలుగా వున్నారని రాబోయే ఎన్నికల్లో మన పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రామసహాయం కుటుంబం తమ ఆస్తిలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ తమ భూములను పంచిన కుటుంబం అన్నారు. ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ బొందయ్య, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు, కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, బొబ్బిల్లపాటి బాబురావు, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మధిర మాజీ ఎంపీపీ యర్రగుంట లక్ష్మి రమేష్, టి.యం.హెచ్.డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కనకపుడి వీరస్వామి మాదిగ, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగ, వైరా నియోజకవర్గ ఇన్చార్జి నండ్రు వెంకన్న మాదిగ, మధిర నియోజవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకయ్య మాదిగ, ఖమ్మం నగర కన్వీనర్ కుక్కల కృష్ణ మాదిగ, రూరల్ మండలం అధ్యక్షుడు జంగం వెంకయ్య మాదిగ, కూసుమంచి మండలం అధ్యక్షులు చిన్న భద్రయ్య మాదిగ, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, మేకల రమేష్, రత్నబాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేశుల వెంకయ్యకు నివాళు లర్పించిన ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి..

**అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని గణేశుల రవికి భరోసా...**



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నేత గణేశుల రవి తండ్రి వెంకయ్య ఇటీవల మృతిచెందారు. సోమవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, చైర్మన్ మువ్వా విజయబాబు, మహిళా నాయకురాలు బేబి మద్దినేని స్వర్ణకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు గణేశుల రవిని పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం కల్పించారు. తొలుత కాంగ్రెస్ పార్టీ మండల నేతలు హాజరై ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వరికొల్లు రమేష్ తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి : స్వీప్ నోడల్ ఆఫీసర్ శరత్‌చంద్ర





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో నార్సింగి మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్లో రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పక ఓటు హక్కును వినియోగించుకొని, ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకునేలా ఇతరులకు అవగాహన కల్పించాలని, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెంచాలని వారిని కోరారు. ఈ సందర్భంగా అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి కమీషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, ఆర్ డబ్ల్యూఏ సభ్యులు వెంకట్ నరేష్, లోకేశ్వర్ రావు, గిరిధర్, కొండల్ రెడ్డి, దశరద, వినయ్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్... ఖమ్మం వన్ టౌన్ సిఐ



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం వన్ టౌన్ సిఐ ఉదయ్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి 8 లక్షల విలువ చేసే 32 కిలోల గంజాయి, 5000/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు, మరో ఇద్దరు నిందుతులు పరారీలో వున్నట్లు పెర్కొన్నారు.

వివరాల్లోకి వెళ్తే.. మిశాల్ అనే %ూా%4 నిందుతుడు సూచనల మేరకు సికింద్రాబాద్ లో వుంటున్న %ూా%3 నిందుతుడు సంజయ్ సింగ్ కు 32 కేజీల గంజాయి అప్పగించేందుకు ఒడిస్సా రాష్ట్రం,గజపతి జిల్లా,బోమిక గ్రామానికి చెందిన %ూా%1) భరత్ అలియానా,52 సం,,%ూా%2) పద్మ తుల అలియానా, 45 సం,, అనే ఇద్దరు నిందుతులు గంజాయిని విశాఖపట్నంలో తీసుకొని రైల్లో సికింద్రాబాద్ బయలుదేరారు. ఎవరికి అనుమానం రాకుండా సోమవారం ఖమ్మం రైల్వే స్టేషన్ దిగారు. మరో రైలులో సికింద్రాబాద్ వెళ్లెందుకు ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో వున్న రామాలయం దేవాలయం వద్ద వేచివున్నారు. అనుమానాస్పదంగా వున్న ఇద్దరినీ ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తసుకొని బ్యాగులు తనిఖీ చేయగా 32 కేజీల గంజాయి, ఐదు వేల రూపాయల నగదు వున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై %జతీ.చీశీ.161/2024 ఖ/ం 8 (ఛ) తీ/ష 20 (ఛ) (ఱఱ) (జ), 29 శీట చీణూూ ాూష్-1985 శీట% కింద ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు సిఐ తెలిపారు.

## లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ నూతన కార్యవర్గం అధ్యక్షులు చందు మల్లుల, ప్రధాన కార్యదర్శిగా బీ.మాధవరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఎన్ శివ శంకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా చక్రధర్ గౌడ్, ట్రెజరర్ గా పి మురళి, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ కేఎన్ పాండు, పి సుబ్బారావు, శివప్రసాద్, మొగల్ రెడ్డి, కన్నయ్య, పాపాలాల్, ఎం వి సత్యనారాయణ, ఎం సుభాష్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో మతోన్మాద నియంతృత్వాన్ని ఓడించండి ..



జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

ఖానాపురం హవేలీ మండల విస్తృతస్థాయి సమావేశం జిల్లా ఆఫీస్ సుందరయ్య భవన్లో సత్తెనపల్లి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్ పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎంపీ ఎన్నికల బరిలో సిపిఎం పార్టీ ఉందని మిగతా 16 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి షరతులు లేకుండా సపోర్ట్ చేస్తున్నామని తెలియజేశారు. దేశంలో బిజెపి మతోన్మాదం పెరిగిపోయిందని ప్రజాస్వామ్య శక్తులను గెలిపించుకోవాల్సిన బాధ్యత భారత పౌరులకు ఉందని అన్నారు అన్ని విధాలుగా కార్పొరేట్ శక్తులకుకు సపోర్ట్ చేస్తూ వాళ్లకు రుణమాఫీ చేస్తూ రైతులను యువతను విద్యార్థులను మహిళలకు రక్షణ లేని యువతకు ఉపాధి లేని కొనసాగుతుందని అన్నారు ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఉన్న ఉద్యోగాలు తీసేసి నిరుద్యోగ యువతని పెంచి పోషించిందని అన్నారు. మన దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ మైనార్టీ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం చూస్తున్నామన్నారు అందుకే విజ్ఞత గల ప్రజలు ఆలోచించి మతోన్మాద బిజెపి పార్టీని ఓడించాలని తమ అమూల్యమైన ఓటుని సెక్యులర్ పార్టీ అయినటువంటి కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం ను గెలిపించాలని అన్నారు. ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యురాలు పి. రమ్య, అర్బన్ మండల ఇన్చార్జి ఎస్ కె మీరా, మండల కార్యదర్శి దొంగల తిరుపతి రావు, మరియు మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి రఘురాం రెడ్డి ప్రచారం..

**ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఓట్ల అభ్యర్థనకదిలొచ్చిన వామపక్ష నాయకులు..**





ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం: సీపీఐ, సీపీఎం బలపర్చిన ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డు లో ప్రచారం చేశారు. అక్కడ హమాలీలు, వ్యాపారులు, రైతులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు వెన్నంటి ఉండి..యార్డు మొత్తం తిప్పారు.ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ..లి అందరికీ అందుబాటులో ఉండి, పాలన సాగిస్తానని తెలిపారు.పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.భారీ మెజారిటీ అందించి..విజయ ఢంకా మోగిద్దామని అన్నారు.కామ్రేడ్లమంతా మీ వెంటే..అని సీపీఎం సీనియర్ నాయకులు యర్రా శ్రీకాంత్ కోరారు. పెవిలియన్ గ్రౌండ్ లో.. రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం ఉదయం వాకర్లతో మాట్లాడారు. హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మనుకొండ రాధా కిషోర్, నాయకులు జొన్నలగడ్డ రవి, దీపక్ చౌదరి, ఎండీ.ముస్తఫా, జ్యోతిర్మయి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో బీఆర్ ఎస్ గెలుపుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ లో బీఆర్ ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో చేపట్టాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని, రాష్ట్రంలో కరెంటు కోతలు, తాగు సాగునీరు ఎద్దడి మొదలైందని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చిందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను అధిక మెజార్టీతో గెలిపించే దిశగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పురుషోత్తం, మాజీ ఎంపీపీ మల్లేష్, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, కౌన్సిలర్స్ శైలజ , కావ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి, అనిల్, కుమార్, శ్రీకాంత్, సురేఖ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం : ఇంద్రపాల్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం టీపీసీసీ కార్యదర్శి, కార్పొరేటర్ అభ్యర్థి సానెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సామ ఇంద్రపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు వస్తుందన్నారు. ఎన్నికల్లో అందరినీ కలుపుకొని పని చేస్తూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

## మైనారిటీలకు అండగా నిలుస్తా: రఘురాం రెడ్డి..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: మైనారిటీ వర్గాలకు అండగా నిలుస్తామని, అధైర్యపడొద్దని కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవార%శీ% ఆయన సత్తుపల్లి లో జరిగిన క్రిస్టియన్ మైనారిటీ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి మాట్లాడుతూ.. బీజే పీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ కుల రాజకీయాలు చేయడం బాధాకరమని అన్నారు. అనంతరం ..భారీ విజయం సాధిస్తారని పాస్టర్లు రఘురాం రెడ్డిని ఆశీర్వదించారు. విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

**బీఆర్ ఎస్ తోనే అభివృద్ధి బీజేఎంసీ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : ప్రజలు బీఆర్ ఎస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ సొంత గూటికి చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఆసక్తి చూపడం లేదన్నారు. బీఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి శ్రమిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయమన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ చేరిన వారిలో కార్పొరేటర్లు సాగర్ గౌడ్, శ్రీలత సురేష్ గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్ ఉన్నారు.

## అత్తాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : అత్తాపూర్ డివిజన్లో పార్లమెంట్ ఎన్నికల భాగంగా చేవెళ్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా అత్తాపూర్ తేజస్విని నగర్ కాలనీ భాగ్యనగర్ కాలనీ హరిజనవాడ వాడ వీకర్ సెక్షన్ బస్తి, పలు బస్తిలలో ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వివరిస్తూ డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు జీ.ప్రవీణ్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ ఎస్, బీజేపీలు కాంగ్రెస్ పార్టీ చేతుల్లో ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేందర్, నాగరాజ్, సురేష్ రెడ్డి, మధు రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజు, కృష్ణ, శివారెడ్డి, పి.ఎం.రెడ్డి, మహేందర్ రెడ్డి, సంతోష్, అర్జున్ రెడ్డి, శివశంకర్, మహిళలు పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడగల ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ

**- వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్**



**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 29 అక్షరం న్యూస్:** తెలంగాణ జన సమితి పార్టీ ఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా నర్సంపేట కేంద్రంగా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్ బోనగాని రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి డబ్బులే కేంద్రంగా జరుగుతున్న నేటి రాజకీయాల్లో తెలంగాణ జన సమితి మాత్రం ప్రజలను మమేకమై ప్రజల సమస్యలను నిరంతరం రాజకీయ ఎజెండా మీద నిలవగలిగింది కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మీద అవిశ్రాంత పోరాటం చేసి భూనిర్వాసుల పక్షాన రైతుల పక్షాన ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల వారికి ధైర్యంగా జన సమితి నిలబడింది ఉద్యోగుల పట్ల నిరుద్యోగుల పట్ల అమరవీరుల కుటుంబాల పట్ల తెలంగాణ ప్రజల పట్ల ధైర్యంగా జన సమితి నిలబడింది ప్రజలు ఎదుర్కొన్నటువంటి అనేక సమస్యల మీద స్పందించి వాటిని రాజకీయ జెండా మీద నిలవడంలో జన సమితి పాత్ర వహించింది ప్రత్యేకంగా నిరుద్యోగుల సమస్యల మీద లోతుగా అధ్యయనం చేసి అనేక సదస్సులు నిర్వహించడం జరిగింది అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అంశంగా మీద గొంతు ఎత్తింది అని వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడ గల ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ మాత్రమేనని స్వార్థం కోసం పార్టీ పేరు మార్చుకొ నీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మళ్లీ ఇప్పుడు మళ్లీ ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్తో బ్రతకాలని చూస్తున్నారు రాబోయే రోజుల్లో పైసల రాజకీయాలను అధిగమించి ప్రజాస్వామిక రాజకీయా లు ఎజెండాగా మీదికి తెచ్చేందుకు తెలంగాణ జన సమితి పార్టీ పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి సంజీవ మహమ్మద్ సందాని సోల్తి సాయికుమార్ సాంబరాతి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏఆర్ఓ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 29 అక్షరం న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఆయా గ్రామాలలో సందర్శించి అన్ని పోలింగ్ కేంద్రాలను సోమవారం పెద్దపల్లి నియోజకవర్గ ఏఆర్ఓ, ఆర్ డిఓ గంగయ్య పరిశీలించారు వీరి వెంట కాల్వ శ్రీరాంపూర్ తాసిల్దార్ జహీద్ పాషా గిరిధవార్లు ఆఫీస్ సిబ్బంది ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం

**- గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 29 అక్షరం ప్రతినిధి** :గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో సాయంత్రం 5 గంటల నుండి బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం, పాదయాత్ర నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బూత్ ఇంచార్జీలు, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

## జవహార్ నగర్ లో జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం

**- పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి...**



**జవహర్నగర్, అక్షరంన్యూస్:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు డివిజన్ లలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మ రెడ్డి గెలుపుకై ఇంటింటికి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ పాదయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నగర్ లో ఓటు అడిగే హక్కు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు లేదని, నేను మంత్రి గా ఉన్నప్పుడే అన్ని విధాలుగా జవహర్ నగర్ అభివృద్ధి చేశానని, అందువల్లనే బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందని మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని, సీఎం రేవంత్ రెడ్డికి అడ్మినిస్ట్రేషన్ కూడా సరిగా చేయడం రావడం లేదని మంత్రి మల్లారెడ్డి ఎద్దేవ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్నారని, ప్రజలు మళ్లీ టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని చూస్తున్నారని, రాబోయే ఎంపీ ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.

## నేడు కొత్తగూడెంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో

**- టీబీజీకేఎస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలి కాపు కృష్ణ**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఏప్రిల్.29/ అక్షరం న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో లో టీబీజీకేఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీబీజీకేస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, రీజినల్ సెక్రెటరీ కూసాన వీరభద్రం మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపే ధ్యేయంగా నేడు సాయంత్రము 5 గంటలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారీ రోడ్ షో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్, సూపర్ బజార్ సెంటర్ లలో కలదని , కావున టిబిజికెఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎస్ శ్రీనివాసరావు, ఆంజనేయులు, విజయ్, గణేష్,వెంకటేష్, సూరజ్, తిరుపతి, వెంకటేశ్వర్లు, అశోక్, పూర్ణచందర్ రావు, మహేందర్ తదితరులు.

# కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు, బలహీన వర్గాల పార్టీ

**- ఉపాధి హామీ కూలీలతో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 29 అక్షరం న్యూస్:** మండలంలోని ఆశన్నపల్లి,భీంవారంపల్లె,అంకంపల్లె,మడిపల్లి గ్రామాలలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ సోమవారం సందర్శించడం జరిగింది. గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలకు వెళ్లి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశిక్రిష్ణను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని అన్నారు. ఈ ఈ సందర్భంగా మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు గజనవేణ సదయ్య మాట్లాడుతూ ముఖ్యంగా కూలీలతోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ తర్వాత అనేక రకాలు అయినటువంటి హామీలను 6 గ్యారంటీలను నెరవేర్చడం జరుగుతనుంది అలాగే ఆగస్టు 15 వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ రైతులకు చేస్తామని హామీ ఇవ్వడం అలాగే మహిళలకు గానీ,విద్యార్థులకు గానీ,ఉపాధ్యాయ ఉద్యోగులకు అందరికీ కూడా మేలు జరిగేటట్లు చూస్తామని హామీ ఇవ్వడంజరిగిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే విజయరామణరావు ఈ మండలంలో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించినందుకు దీనితో పాటుగానే ఎప్పుడు కూడా ఎంపీ అభ్యర్థి అయినటువంటి గడ్డం వంశిక్రిష్ణ ను కూడా అదే విధంగా ఈ మండలంలో ప్రజలు అందరు కూడా ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ బడుగు బలహీనవర్గాల పార్టీ అనాడు సోనియాగాంధీ ఈ యొక్క దేశంలో జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చి ఈ రోజు కొన్ని కోట్లమంది నిరుద్యోగులకు అలాగే ఉపాధి కూలీలకు పని కలిపిస్తుంది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అట్లాంటి కాంగ్రెస్ పార్టీనీ మళ్ళీ అధికారం లోకి తీసుకురావాలని కోరుకుంటూ అసెంబ్లీ ఎన్నికల్లో విజ్జన్నకు ఎట్లా ఓటు వేసారో రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశిక్రిష్ణ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉపాధి కూలీలు ఉన్నారు.

# నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం గర్వించదగ్గ అభివృద్ధి

**- బిజెపి ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనంలో ఎంపీ అభ్యర్థి గోమాస**



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 29 అక్షరం న్యూస్:** ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశం అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు పెడుతోందని భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని బిజెపి ఎంపీ అభ్యర్థి కోమాసి శ్రీనివాస్ అన్నారు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో బిజెపి ఓబీసీ నోచా ఆధ్వర్యంలో బిసి సామాజిక సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొనడం జరిగింది అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో ఒక బీసీని ప్రధానమంత్రిని చేసింది బిజెపి పార్టీ అని ఒక ఆదివాసి మహిళను రాష్ట్రపతిని చేసిన పార్టీ బిజెపి పార్టీ అని తెలిపారు ఒక దళితున్ని రాష్ట్రపతి చేసిందని దొంగ ప్రేమను చూపించేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం సుస్థిర దేశంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మోడీని విమర్శించడానికి ఎలాంటి అంశం లేక బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లను తొలగిస్తుందని రాజ్యాంగాన్ని మారుస్తుందని విషప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద మండి పడ్డారు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ పాటిస్తూ ఉన్న రిజర్వేషన్లను అలాగే ఉంచి అగ్రవర్ణాల్లో ఉన్నటువంటి పేదలకు కూడా సమాన అవకాశాలు లభించాలని 10% రిజర్వేషన్లు కల్పించిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీదేనని తెలిపారు గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఉపాధి హామీ రోడ్ లు గ్రామ పంచాయతీ భవనాలు మరుగుదొడ్లు స్మశాన వాటికలు పల్లె పకృతి వనాలు అన్ని కేంద్ర ప్రభుత్వ నిదులే అని గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే మోడీ ప్రభుత్వం మళ్ళీ రావాలి రాష్ట్ర ప్రభుత్వం జుట హామీలతో అధికారం లోకి వచ్చిందని 100 రోజులు దాటినా ఇచ్చిన హామీలు పూర్తి స్థాయి లో అమలు చేయలేదని ప్రశ్నించారు దేశ కోసం ధర్మం కోసం బీజేపీ కి ఓటు వేయండి బీజేపీ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు బడుగు బలహీన వర్గాల బ్రతుకులు మారాలంటే సమూచిత స్థానం దక్కలంటే బీజేపీ ప్రభుత్వం మళ్ళీ రావాలని ప్రజలను కోరారు పేద కుటుంబ నుండి వచ్చిన తమను గెలిపించాలని ధనవంతుల కుటుంబ రాజకీయలకు చరమగితం పాడాలని అన్నారు బీజేపీ అధికారం లోకి రాకుండా కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం మనదే అన్నారు ఈకార్యక్రమంలో పార్లమెంట్ ప్రబారి నరేందర్ రెడ్డి పార్లమెంట్ కోఆర్డినేటర్ సుహాసిని రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజేగొని ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి తాత రవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి పార్లమెంట్ కో కన్వీనర్ గుండమైన లక్ష్మణ్ యాదవ్ బిజెపి అసెంబ్లీ కన్వినిర్ దాడి సంతోష్ తంగెడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు సోమారపు లావణ్య ధర్మపురి పెళ్లి రవీందర్ మండల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరపున ఎన్నికల ప్రచారం

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 29 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, నిట్టూరు, తుర్కల మద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి గ్రామాలలో సోమవారం రోజున ఉదయం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందో ఈ పార్లమెంటు ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అయిన రైతులందరికీ కనీస మద్దతు ధర , ఉపాది హామీ కూలీలకు రోజుకు రూ. 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా లక్ష రూపాయలు, రూ. 25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్య సాయం అందేలా హెల్త్ స్కీం, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యగాల కల్పన అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలతో నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి కోరారు. మళ్ళీ తిరిగి సంతోష వంతమైన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వారి నాయకులు ఇసుక, మట్టి మాఫీయా చేసి ప్రజా సంపదను, రైతులను తాలు పేరిట అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీల వారికి ప్రజలందరూ మే 13వ తేదిన ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరే సంతోష్, బండారి రాముర్తి, సందనవేని రాజేందర్ యాదవ్, ఎంగండుల ప్రదీప్, నరసింహ రెడ్డి, చింతపండు సంపత్, ఏడేళ్ళి శంకర్, తుల మనోహర్ రావు, సజ్జత్, ఆంజనేయ రావు, జి. రాజయ్య, వెలిచాల రాజయ్య, గిరినేని సంపత్ రావు, శ్రీనివాస్, మల్లా రెడ్డి, మహేందర్, రాకేశ్, తిరుపతి, గోగు రాజయ్య, కొల అనిల్, బండారి సునీల్, గంగుల వెంకటేష్, శ్రీధర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బిజెపి బహిరంగ సభకు
# తరలివెళ్లిన తల్లాడ బిజెపి కార్యకర్తలు





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్):** భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపే లక్ష్యంగా సోమవారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరుగు భారీ బహిరంగ సభకు భారతీయ జనతా పార్టీ అఖిలభారత జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా , రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, అభ్యర్థి తాండ్ర వినోదరావు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ ని వీరంరాజు జిల్లా నాయకులు మున్నా మిత్రాపాల్గొనే బహిరంగ సభకు తల్లాడ మండలం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు వెళుతున్నప్పటి కార్యక్రమం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు తో పాటుగా నాయకులు చల్ల నాగులు గాధె కృష్ణారావు రాయల రమేష్ సంగీతం సాయి చంద్ చౌద నాగేశ్వరరావు తరలి వెళ్లారు.

# కార్మిక, ప్రజా, ఫాసిస్టు. విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి

- 138వ.మేడేను జయప్రదం చేయండి. కా? చిలుక శంకర్ ఇఫ్టు జిల్లా ఉపాధ్యక్షుడు




**జ్యోతి నగర్ ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వ బీజేపీ మోడీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 135వ మే డే ను విజయవంతంగా కార్మికులు జరుపుకోవాలని 138వ మేడే సందర్భంగా ఎన్టీపీసీ ఆటోనగర్ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు కా? చిలుక శంకర్ పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమల మూతపడి కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువై కోర్టు తీర్పులను పక్కనపెట్టి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులు గా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు పూనుకుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు. బిజేపి ప్రభుత్వం పాలనలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలతో, కార్మికులు చాలీ చాలని వేతనాలతో, విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలు లేక, యువకులు నిరుద్యోగులుగా అనేక ఇబ్బందులు పడుతున్న విషయం మీ ముందు కనపడుతుంటే కులం పేరుతో మతం పేరుతో కనబడనటువంటి రాముడు దేవుడి మందిరాల పేరుతో ప్రజల్ని మరొకసారి మోసం చేయడానికి అనేక మాయ మాటలు చెబుతూ మన ముందుకు వస్తున్నారు ఇలాంటి మోసపూరితమైన బిజెపి నరేంద్ర మోడీ మాటలు ప్రజలు కార్మికులు రైతులు నమ్మవద్దని అన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను శ్రమజీవుల మధ్య ఐక్యత పై దాడి చేస్తుందన్నారు కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రవేట్కరణ వంటి కార్మిక వ్యతిరేక విధానాలపై, మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం రంగాలలో కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కార్మిక వర్గం ఐక్యతను విస్తృతం చేసి బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోడిపుంజుల జ్యోతి పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచ్ కార్యదర్శి బి. బుచ్చన్న, సంఘం నాయకులు ఆర్ రాయమల్లు, ఓ సుధాకర్, జి. కుమార్, డి. రవిందర్, పెర్క. వెంకటస్వామి, యు. వసంత్, డి. రమేష్,కె. మహెందర్, డి. నర్సయ్య. లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 25 కిలోల విభాగంలో గమన్ రెడ్డికి గోల్డ్ మెడల్





**సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):** నేరేడుచర్లకి చెందిన కొణతం గమన్ రెడ్డి జి.టి.ఎ. తైక్వండో ఆద్వర్యం లో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ ఓపెన్ తైక్వండో చాంపియన్షిప్ 2024 అండర్ 25 కిలోల విభాగం లో గోల్డ్ మెడల్ సాధించారు. బ్లాక్ బెల్ట్ కి ఒక్క అడుగు దూరం లో ఉన్న గమన్ రెడ్డి ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మొత్తం 6 మెడల్స్ (గోల్డ్-3, సిల్వర్-3) సాధించారు. 2024 లో నేపాల్, శ్రీలంక, అర్జెంటీనా లో జరగబోతున్న ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం అవుతున్నారు.. అల్మాపూర్ టౌన్ షిప్ లోని స్కాలర్స్ అకాడమి లో 4వ తరగతి చదువుతున్నారు. టౌన్ షిప్ లో ఉన్న కోచ్ సైకం సుబ్బారావు ఎస్ ఐ టీ ఎస్ సంస్థ లో శిక్షణ పొందుతున్నారు. గమన్ రెడ్డి నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మి ల మనుమడు. విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు ఉదయ్ కుమార్ రెడ్డి, శోభన కుటుంబ సభ్యులు, ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, స్కాలర్స్ అకాడమి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా..





- మోడీ సభను విజయవంతం చేయాలి...
- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్

**మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట, ఏప్రిల్ ( అక్షరం న్యూస్ ):** ఇంకోసారి ఆశీర్వదించి తనని గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు... సోమవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చిలపల్లి ఎంపిటిసి దామోదర్.. శివయ్య పల్లి బూరుగుపల్లి టింకటి గ్రామాలకు చెందిన పలువురు యువకులు పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు..

ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ నేడు అల్లాదుర్గంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.. బిజెపితోనే భారతదేశ సుస్థిర అభివృద్ధి సాధ్యమని మూడోసారి బిజెపికి ఓటు వేసి గెలిపించాలన్నారు.. గ్రామీణ ప్రాంతాలలో బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిజెపిని గెలిపించాలని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచులు.. సూర్య ప్రకాష్.. సుభాష్ గంగారెడ్డి సాయిలు వెంకయ్య సురేందర్ రెడ్డి సంగమేశ్వర్ మంగలి కృష్ణ.. సురేష్.. సాయిలు.. బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 29(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సోమవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరంలో 100 కు పైగా వృద్ధులకు మొబైల్ మెడికేర్ యూనిట్ తో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పి. విజయేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆదేశాల మేరకు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. 60 సంవత్సరాలు పై బడిన వృద్ధులకు ఇంటి వద్దకే వైద్య సేవలు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. వైద్య పరీక్షలు అనంతరం వృద్ధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, డాక్టర్లు జే. కిషన్ రావు, మహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్ గంగాధర్ అనిల్ నరసింహ చారి, నాయకులు గజ్జల రమేష్, ఓల్లల రమేష్, మొండయ్య, దేవరాజ్, సుహాసిని, బొల్లంపల్లి రాజు, అంబాల రాజ్ కుమార్, నాగరాజు, బొల్లి సుమన్, ఆసరి కుమార్, బుచ్చిరెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్, విజయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుకై కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

- కమ్యూనిస్టులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన మెజారిటీ సాధిస్తుంది : మంత్రులు

**ఖమ్మం జిల్లా/ ఏప్రిల్.29/ అక్షరం న్యూస్:** ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామి రెడ్డి గెలుపు కోసం మనమంతా కలిసి పని చేయాలని ఎమ్మెల్యేలు మత్రుల సమావేశ అనంతరం మీడియా పాయింట్ వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు , రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపు కోసం నియోజకవర్గాల వారిగా ప్రచారం కోసం సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి ప్రచారం చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని ,దేశంలో ప్రమాదకరమైన బీజేపీ నీ, రాష్ట్ర సంపదను దోచుకు తిన్న బిఆర్ ఎస్ ను ప్రజలు సరైన బుద్ధి చెప్పిన ఇంకా బుద్ధి రాలేదని, ఈసారి కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ కలసి అద్భుతమైన మెజారిటీ సాధిస్తుందని అన్నారు. కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశం లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రగమయి ,అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే అదినారాయణ , వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , పాల్గొన్నారు.



## వెల్దిలో ఘనంగా బీరప్ప వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 29:** రఘునాథపల్లి మండలములోని వెల్ది గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప విగ్రహ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవములో భాగంగా సోమవారం రోజున కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమములో రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ బీరప్ప దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా పెండ్లి లావణ్య రెడ్డి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 29:** రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పెండ్లి లావణ్య రెడ్డిని బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా నియమిస్తూ సోమవారం టీపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపూర్ ఇందిరా నియామక పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన లావణ్య రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆమె తెలిపారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ జడ్పీటీసీ జగదీష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

- మిరియాల రాఘవరావు





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 29 అక్షరం ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో డాక్టర్ రంజిత్ రెడ్డి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేస్తానని, వారి గెలిపే ధ్యేయంగా నా వంతు కృషి చేస్తాను. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఇతర నియోజకవర్గాల్లో మెదక్, చేవెళ్ల, మల్కాజ్గిరి, మేడ్చల్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో వున్నా అభ్యర్థుల గెలుపు కొరకు తన వంతు కృషి చేస్తాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే రోజుల్లో తెలంగాణ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలి

- ఇంటింటి ప్రచారంలో 33 వ వార్డు కౌన్సిలర్ భూతగడ్డ సంపత్



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 29 అక్షరం న్యూస్:** ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని పెద్దపల్లి పట్టణంలోని 33 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ సోమవారం రోజు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సూచనల మేరకు 33 వార్డు ప్రజలకు ఇంటింటా ప్రచారములో ఎంపీ అభ్యర్తి గడ్డం వంశీ కృష్ణని రాబోయే ఎంపీ ఎలక్షన్లలో హస్తం గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలకు కోరారు ప్రజలకు గత ప్రభుత్వాలు చేసిన అక్రమాలు వివరిస్తూ పదేళ్ల పాలనతో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మతోన్మాదం కార్పొరేట్ విధానాలను అనుసరిస్తున్న బిజెపి బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కోరారు కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ ఎన్నికల ప్రచారంలో కుంభం సంతోష్ నక్క సతీష్ భూతగడ్డ రాకేష్ శివ కొమరేష్ శంకర్ లక్ష్మణ్ పాల్గొన్నారు

## చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం.!



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 29 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకేపుడి గాంధీ ఆదేశాల మేరకు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా హఫీజ్ పేట్ 109 డివిజన్ పరిధిలోని ఆర్కే నగర్ లో బీఆర్ఎస్ ఇన్చార్జి బాలింగ్ గౌతమ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం డివిజన్ లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేస్తూ కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి బారి మెజారిటీ తో గెలిపించుకోవాలని ప్రజలకు కోరారు. ప్రచార కార్యక్రమానికి మంచి స్పందన రావడం, శేరిలింగంపల్లి ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని కచ్చితంగా కాసానిజ్ఞానేశ్వర్ గెలుపు తథ్యం అని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వాళ్ల హరీష్ రావు, లక్ష్మారెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, బాబు మోహన్ మల్లేష్, రామకృష్ణ గౌడ్, వేణు జాగృతి, పవన్ గౌడ్, జనార్ధన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బాబు గౌడ్, జమీర్, సాబీర్, షబానా, సురేష్, గోపాల్, గణేష్ రెడ్డి, రాజు, సాయి, డివిజన్ లోని కార్యకర్తలు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దాం

**- తాళ్ల పెళ్లి సురేందర్**



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):** మే 3న ఏ ఐ వై ఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి తాళ్ల పెల్లి సురేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఓదెల మండల కేంద్రంలో విలేకరుల తో మాట్లాడిన. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు తాళ్లపల్లి సురేందర్ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మత పోకడలను అనుసరిస్తూ దేశ యువతను పెడదారి పట్టిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ప్రస్తుతం నరేంద్రమోదీ ఆర్ఎస్ఎస్ విధానాలను దేశమంతటా వ్యాప్తి చేయడానికి నీచ కుయుక్తులు పన్నుతున్నాడని ఆరోపించారు. దేశ గతిని మార్చే యువతకు ఉపాది అవకాశాలు కల్పించడంలో మోడీ పూర్తిగా విఫలమయ్యారని వారు అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందని వారు విమర్శించారు. అందుకే మే 13 న దేశ ప్రగతిని మార్చే ఎన్నికలు జరగనున్నాయని "భారత రాజ్యాంగాన్ని మారుస్తానంటూ దేశ మంతటా ప్రచారం చేస్తున్న దేశ ప్రధాని మోడీ – దేశ ఐక్యత, సమగ్రాభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై ప్రచారం చేస్తున్న ఇండియా కూటమికి" మధ్య జరుగుతున్న ఎన్నికలని వారు అన్నారు. అదే విధంగా మే 3న ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని మండలాల్లో, గ్రామాలలో జిల్లా కేంద్రాల్లో ఏఐవైఎఫ్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చిన తాళ్లపల్లి సురేందర్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు.

## గ్రామ పంచాయతీ లలో స్పెషల్ ఆఫీసర్లు ఎక్కడ....?

**- వీధి దీపాల కొరతతో ప్రజల ఇబ్బందులు**
**- సమస్యలను పట్టించుకోని ఆఫీసర్లు**




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 29(అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ పదవి కాలం అయిపోయిన తర్వాత ప్రతి గ్రామ పంచాయతీ కిఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది స్పెషల్ ఆఫీసర్లను గ్రామ పంచాయతీ లలో నియమించిన తర్వాత గ్రామాల అభివృద్ధికి ఎలాంటి నిర్ణయాలు తీసుకొకకోవడం వేసవి కాలంలో నీటి వీధి దీపాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు స్పెషల్ ఆఫీసర్లు పూర్తి సమాచారం సేకరించి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించాల్సింది పోయి పట్టించుకోకుండా వదిలేయడం ఏంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామ కార్యదర్శులు సైతం సమస్య ఉందని పై అధికారులకు చెప్పక పోవడం గ్రామాల సమస్యలు చెబితే ఎక్కడ మా సోంత డబ్బులతో పని చేయిస్తారని గ్రామాల్లో చర్చ జరుగుతుంది గ్రామాలలో ఎండాకాలం సమయం వచ్చింది ప్రజలకు వీధి దీపాలు నీటి సమస్యలు లేకుండా చేయాలని పలు గ్రామాల్లో మండలాలలో ప్రజలు వేడుకుంటున్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏపిల్ 29(అక్షరం న్యూస్)** మహబూబాద్ జిల్లా గంగారం మండలంలో పెద్దఎల్లాపురం కు చెందిన ఎర్రభోతుల ఐలయ్య వయస్సు 48 జీవనోపాధి కోసం హైదరాబాదు వెళ్లి ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఆత్మహత్య ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, ఇటీవల కూతురు వివాహం జరిపించారు కుతురు వివాహంతో ఖర్చులు పెరగడంతో పాటు అప్పులు ఎక్కువ కావడం ఇబ్బందులు ఏర్పడి కుటుంబ కలహాలతో మానస్థాపం చెంది బతకడానికి దారి లేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు

## పెద్దపల్లి మండల రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం ఏర్పాటు

**- మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి డీలర్ ఎలబోతారం శంకర్**



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 29 అక్షరం న్యూస్:** పెద్ద పెల్లి మండల్ రేషన్ డీలర్ల నూతన కార్యవరం ఎన్నుకోవడం జరిగినది మండల అధ్యక్షులుగా ఎలబోతరం శంకర్ గౌరవ అధ్యక్షులు గా భూషణ వేన సురేష్, మండల ప్రధాన కార్యదర్శిగా గాండ్ల రవికుమార్ ఉపాధ్యక్షులు గా గుజ్జుల రవీందర్. %ఽ% సేలంద్ర పద్మ ప్రచార కార్యదర్శి బండ సంతోష్. కోశాధికారి గా పిల్లల మర్రి పద్మావతి గార్ల ను ఎన్నుకోవడం జరిగినది ఇట్టి మండల్ ఎన్నిక కొరకు జిల్లా అధ్యక్షులు బండారు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మద్దెల నరసయ్య ఎన్నికల అధికారిగా పెరిక లింగయ్య మాజీ మండలాధ్యక్షులు బందరు ప్రభాకర్ మాజీ ప్రధాన కార్యదర్శి రాంపల్లి రవి గారు మండల రేషన్ డీలర్లు సురేష్ శ్రీనివాస్ పద్మ పద్మ సరస్వతి మరియు మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోమూడు రోజుల పాటు విజయ దుర్గమాతా ఉత్సవాలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర0న్యూస్) ఏప్రిల్ 29:** మండల కేంద్రంలో రెండవ సారి నిర్వహించే విజయ దుర్గమాతా ఉత్సవాలు మే 3వ తేది నుండి 5వ తేది వరకు మూడు రోజుల పాటు జరుగుతాయని విజయ దుర్గమాతా ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తేదిన ఉదయం 8 గంటలకు బొడ్రాయితో పాటు గ్రామ దేవతలకు జలాభిషేకం, 4వ తేదిన సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు విజయ దుర్గమాతాకు బోనాలు సమర్పణ కార్యక్రమం. 5వ తేదిన ఎవరి ఇళ్లల్లో వారు విందు భోజనాలు ఏర్పాటు చేసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మహిళా చట్టాలపై అవగాహన

**- జెండర్ స్పెషలిస్ట్ స్వప్న**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 29 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలో ఉపాది హామీ కూలీలకు మహిళా చట్టాలపై మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అవగాహన కల్పించారు. బేటీ బచావో, బేటీ పడావో గురించి, మహిళల హక్కులు, చట్టాలపై, అత్యవసర సమయంలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లేబర్ కార్డు ప్రాధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర రాష్ట్ర పథకాలపై, ప్రమాద భీమా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భోజన్నపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్య, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ బరిలో 42 మంది అభ్యర్థులు

**- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**
**- 7 మంది అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ**
**- సి- విజల్ యాప్ ద్వారా ఎంసిసి ఉల్లంఘనలపై ఫిర్యాదులు నమోదు చేయాలి**
**- పారదర్శకంగా నిబంధనల ప్రకారం స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు**
**- పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులతో కలిసి అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి**




పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ –29 అక్షరం న్యూస్‌బీ 2024 లోక్ సభ ఎన్నికలలో 02–పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానంలో 7 మంది అభ్యర్థుల నామినేషన్ విత్ డ్రా చేసుకున్న అనంతరం పార్లమెంట్ బరిలో మొత్తం 42 మంది అభ్యర్థులు ఉన్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం లిపెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతోలి కలిసి ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వారి సమక్షంలో గుర్తులను కేటాయించారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని , ఏప్రిల్ 26న నిర్వహించిన స్క్రూటినీ లో వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో నామినేషన్ పత్రాలు ఆమోదించిన 49 మంది అభ్యర్థులలో ఏప్రిల్ 29న సోమవారం ఉప సంహరణ గడువు ముగిసే వరకు మొత్తం 7 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులైన గవ్వల శ్రీకాంత్, జాడి బాల్ రెడ్డి, మోటం రవీందర్, జుమ్మిడి గోపాల్, జాడి ప్రేమ్ సాగర్, దుర్గం సమ్మయ్య, దాగం సుధారాణి అభ్యర్థులు తమ నామినేషన్ లను విత్ డ్రా చేసుకున్నారని, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత మొత్తం పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేశామని తెలిపారు. తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో క్రమ సంఖ్య ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ గుర్తింపు కార్డులు అందిస్తామని, పోటీ చేసే అభ్యర్థులు వారి పోలింగ్ ఏజెంట్లను వివరాలు సమర్పిస్తే వారికి సైతం గుర్తింపు కార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ,లి ప్రతి ఎన్నికలకు నిబంధనలు మారుతూ ఉంటాయని, ఎన్నికల సందర్భంగా మనమంతా తప్పనిసరిగా ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనలు తెలుసుకొని పాటించాలని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం నిర్వహించే ప్రతి సమావేశం ర్యాలీ, సభలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రచారం కోసం వినియోగించుకునే ప్రతి ఖర్చు వివరాలు అభ్యర్థులకు కేటాయించిన పుస్తకాలలో నమోదు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఫీడ్ బ్యాక్ అందించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు సలహాలు, సూచనలు ఉన్నప్పటికీ తనకు తెలియజేయాలని ప్రతిరోజు ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ హాల్ నెంబర్ 2 నందు ఉదయం 10 గంటల నుంచి 10–30 వరకు అందుబాటులో ఉంటానని అన్నారు. అభ్యర్థులంతా తప్పనిసరిగా సి విజల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, సి విజల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చుని , వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బరిలో ఉన్న అభ్యర్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతోంది







**- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు బూటకపు హామీలు..**
**- కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే కొనసాగుతున్నాయి...**
**- బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఒక్క అవకాశం కల్పించండి...**
**- 2వ ఇంక్లైన్ ఎన్నికల ప్రచారంలో మాజీ,మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**గోదావరిఖని పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 29 అక్షర న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత మొదలైందని, ప్రజలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం 2వ ఇంక్లైన్ లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణి కార్మికులను కలిసి ఒక అవకాశం ఆయన ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు బూటకపు హామీలని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే ఇంకా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని తెలిపారు. సింగరేణి కార్మిక సమస్యలు తెలిసి గుర్తిస్తాయి అవగాహన కలిగిన వ్యక్తిగా తనను ఆదరించాలన్నారు. హైదరాబాద్ కు చెందిన వీకెండ్ నాయకులకు సింగరేణి సమస్యలపై ఎలాంటి అవగాహన ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. సింగరేణి కార్మికుడిగా స్థానికుడిగా ఒక్క అవకాశం కల్పిస్తే కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తానని ఆయన కార్మికులను కోరారు. సింగరేణిలో పోయిన డిపెండెంట్ ఉద్యోగాలను తీసుకువచ్చి మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడుతానన్నారు. హైదరాబాద్ నాయకుల వల్ల ఎటువంటి అభివృద్ధి జరగదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా రేవంత్ రెడ్డి కనీస అవగాహన పరిజ్ఞానం లేకుండా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికి నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలనే కొనసాగిస్తున్నారని తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు స్వచ్ఛందంగా ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ వారి సమస్యలను వివరిస్తున్నారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ కు చెందిన కార్పొరేట్ నాయకులకు కార్మికుల సమస్యలు ఎలా తెలుస్తాయని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుడి బిడ్డగా కార్మికులు ఆదరించి ఒక అవకాశం కల్పించాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రామ్మూర్తి పర్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసుల కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ

**- కాలువలో పడి ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీదేవి కుటుంబానికి ఎక్స్‌ గ్రేషియా అందజేసిన ఎస్పీ :రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఏప్రిల్.29/ అక్షరం న్యూస్:** మరణించిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకుని,వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమను సంప్రదించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హామీ ఇచ్చారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన ఏఎస్సై బి.కృష్ణ కుటుంబానికి చేయూత ఫండ్ రూ. 1,00,000/ లక్ష రూపాయలు, కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం. సైదేశ్వరరావు కుటుంబానికి భద్రతా ఎక్స్‌గ్రేషియా నగదు రూ. 8,00,000 లక్షలు ,కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీదేవి కుటుంబానికి భద్రతా ఎక్స్‌గ్రేషియా నగదు 8,00,000/– లక్షలు రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వారికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):** భీమదేవరపల్లి మండలంలో తీవ్రమైన వడగాలులతో పాటు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయి లో 45 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉన్నదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్ సూచించారు. సోమవారం మండలంలోని వ్యవసాయ గోదాములలో పనిచేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు అవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్లొద్దని అన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా కనీసం ప్రతి ఒక్కరూ ఐదు లీటర్ల మంచి నీటిని తాగాలని సూచించారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకుని ఉండాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చే వరకూ తుడుస్తూ ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది కె ఎల్ ఎన్ స్వామి ఉన్నారు.



# బోర్డులు పెట్టి..లక్షలు కొల్లగొట్టి!

క్రీడా ప్రాంగణాల పేరిట అక్రమాలు.. | బోర్డులు పెట్టి చేతులు దులుపుకున్న వైనం | వినియోగంలోకి రాని ప్లే గ్రౌండ్స్ | పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు




**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్):** గ్రామాలలో క్రీడా మైదానాల ఏర్పాటు కోసం గత తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. గ్రామాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేసి, ఉపాధి హామీ నిధులతో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని వయసుల వారికి ఉపయోగపడేలా అన్ని రకాల క్రీడా సామగ్రిని అందుబాటులో ఉంచడంతో పాటు, ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట వస్తువులు, బెంచీలు వంటివి ఏర్పాటు చేయాలి. కానీ ఇక్కడ అవి ఏమి కనిపించవు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు కనుమరుగవుతున్నాయి. గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయగా, ఆ డబ్బులన్నీ బూడిద లో పోసిన పన్నీరులా మారాయి. మండలంలోని 22 గ్రామాలు ఉండగా, 21 గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. విశ్వనాథ కాలనీ గ్రామంలో మాత్రం ప్రభుత్వ స్థలం లేక ఏర్పాటు చేయలేదు. ఒక్కో క్రీడా ప్రాంగణానికి సుమారు రూ.5 లక్షల చొప్పున నిధులు వెచ్చించాల్సి ఉండగా, మండలంలో స్థానికంగా కేటాయించిన స్థలాలకు అనుగుణంగా సుమారు రూ.50 వేలు వెచ్చించారు. ఈ క్రీడా ప్రాంగణాల్లో కేవలం బోర్డులను మాత్రమే అమర్చారు. ప్రారంభించిన రోజు తప్ప, ఈ రోజు వరకు ఎక్కడ ఇవి ప్రజలకు అందుబాటులోకి రాలేదు. మండలంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు గ్రామాలకు దూరంగాను, ప్రభుత్వ పాఠశాలలకు ఈ బోర్డులను ఏర్పాటు చేశారు. ఏదో హడావిడిగా బోర్డులు పెట్టి లక్షలు కొల్లగొట్టారని విమర్శలు మండల వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి. అందులో ఉండాల్సిన ఒక పరికరం కూడా సరిగ్గా లేకపోవడంతో ప్రజలు ఎవరు అటుగా వెళ్లేందుకు ఆసక్తి చూపకపోవడంతో నిధులన్నీ వృథాగా మారాయి. క్రీడా ప్రాంగణాల నిర్వహణ మరిచిన అధికారులు..కేవలం బోర్డులు ఉండాలి.. వాటిని ఫొటోలు తీసి ఉన్నతాధికారులకు చేరవేయాలి అన్నంత వరకే ప్రయత్నాలు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ క్రీడా ప్రాంగణాల నిర్వహణను ఎంతో కొంత పట్టించుకోవాల్సిన అధికారులు సైతం పూర్తిగా విస్మరించారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఏది ఏమైనా లక్షలు వెచ్చించి కేవలం బోర్డుల వరకే పరిమితం చేసిన క్రీడా ప్రాంగణాలు,రానున్న రోజుల్లో ప్రజలకు వినియోగం ఉండేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.






# పార్టీలు మారిన వారికి అందలం...

- కాంగ్రెస్ పార్టీలో ముస్లిం మైనార్టీ నాయకులకు అవమానం
- మైనార్టీలు అంటే చిన్న చూపా... ప్రభుత్వం ఏర్పాటులో మైనార్టీలదే కీలక పాత్ర
- రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చూడడమే మా లక్ష్యం....కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం మా ధర్మం
- రాష్ట్ర మైనారిటీ నాయకులకు, జిల్లా నాయకులకు విద్యానగర్ కాలనీ మంత్రుల సన్నాహక సమావేశానికి పిలుపు రాలేదు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.29/ అక్షరం న్యూస్థ** కాంగ్రెస్ పార్టీలో ముస్లిం మైనారిటీ నాయకులకు గుర్తింపు లభించడం లేదని, పార్టీ ని నమ్ముకుని దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులను విస్మరించారని ముస్లిం నేతలు గుర్రుగా ఉన్నారు. పార్టీలు మారీన వారికి అందలం... ఎక్కించి ముస్లిం మైనార్టీ నాయకులను విస్మరించారని సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి , జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రాత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి జిల్లా మైనార్టీ నాయకులకు ఆహ్వానం లేదని, వేదిక పై ఇటీవలే పార్టీ మారిన అందరిని ఆహ్వానించారని , వేదికపై మైనార్టీ నాయకులకు చోటు దక్కలేదని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా అనేక కేసులో అనేక ఇబ్బందులు అనేక అవమానాలు ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులకు, జిల్లా నాయకులకు ఈ సన్నాహక సమావేశానికి పిలుపు రాలేదని, కనీసం చివరినిమిషం లో వేదికపైకి పిలిచే పేర్లలో కూడా పేర్లు చేర్చలేదని, ఇదే విచిత్రంగా ఉందని, దిక్కు లేక ఎలాగో తాము కాంగ్రెస్ కె ఓట్లు వేస్తామని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పక్షాన నిలబడి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని, గౌరవానికి బదులుగా అవమానాలు జరుగుతున్నాయని, ఇది తగదు ఇట్టి విషయాలన్నీ రాష్ట్ర అధిష్టానానికి, జిల్లా అధిష్టానాని దృష్టికి తీసుకొని వెళ్తామని, పిలుపు ఉన్న లేకున్నా గౌరవం ఉన్నా లేకున్నా గుర్తించిన గుర్తించకపోయినా ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేటటువంటి ఎన్నికలు కాబట్టి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే మా ముందున్న లక్ష్యం .కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం మా ధర్మం అని వారి గెలుపుకు నిరంతరం రేయింబవళ్ళు కష్టపడి గెలిపించుకు తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత జిల్లా మొత్తం ఉన్న మైనార్టీలను పిలుపునిచ్చి బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆ సభలో మా నిర్ణయాలను తెలియపరుస్తామని, అప్పటివరకు ఎవరు అధైర్య పడకండి ఎన్ని అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తే ఎదుర్కొని నిలబడి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై అభ్యర్థుల గెలుపుకై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, ఉపాధ్యక్షులు ఎండి .కరీమ్ పాషా, సెక్రటరీ గౌస్ పాషా, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు గౌసుద్దీన్, ఆర్గనైజ్ సెక్రటరీ దస్తగిరి, టౌన్ అధ్యక్షులు జానీ పాషా, ఉపాధ్యక్షులు ఎండి .అక్బర్, బాయ్, జనరల్ సెక్రటరీ ఖమర్, సెక్రటరీ అహ్మద్, పాల్వంచ మైనార్టీ ప్రెసిడెంట్ సత్తార్, అమీర్ , ఫైజుద్దీన్, యూత్ మైనార్టీ టౌన్ అధ్యక్షులు నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరిగితే చర్యలు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.29/ అక్షరం న్యూస్:** ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల అన్నారు. కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం లో ఉన్న ఈవీఎం గోడౌను పరిశీలించిన ఎన్నికల అధికారి ఎన్నికల సిబ్బంది శిక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్స్ ను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎం)పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సిబ్బంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ల గురించి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్, కౌంటింగ్ వంటి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి, శిక్షణ సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరిగితే చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయన్నారు. ఈవీఏంలు, వీవీప్యాట్‌లపై సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏదేని సమస్య తలెత్తిన యెడల తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన అవసరమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డిఓ మధు, తాసిల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సహాయక సిబ్బంది వీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం
# బాధ్యతా రాహిత్యం

### పెద్దపెల్లి బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల

**జ్యోతి నగర్ ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, పంట పొలాలు ఎండిపోయి రైతులు గోస పడుతున్న పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి పెద్ద పెల్లి పార్లమెంట్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు, సోమవారం ఉదయం ఎన్ టి పి సి, టీవీ గార్డెన్లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం అమలు చేయడంలో విఫలం చెందారని అన్నారు, బి ఆర్ ఎస్ పాలనలో గోదావరి నది నిండుకుండల ఉండేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నీటిని నిలువ చేసే అవకాశం ఉన్న పట్టించుకోకుండా పోవడంతో గోదావరి నది ఎండిపోయి రైతులకు తీవ్ర ఇబ్బంది ఎదురైందని అన్నారు నీటి కొరతతో రైతుల పంట పొలాలు ఎండిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని అన్నారు రైతులు పండించిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షానికి నష్టపోతున్నారని అన్నారు రైతుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే తీవ్ర ఆగ్రహానికి గురవుతారని అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో లక్షలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేస్తే వాటిని చూపించకుండా కేవలం అప్పులు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

**కార్మికుని బిడ్డగా అవకాశం ఇవ్వండి..**

. మీ ప్రాంత కార్మికుని బిడ్డగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈసారి ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ స్థానిక వ్యాపారులను ప్రజలను కోరారు, సోమవారం ఉదయం ఎన్ టి పి సి మేడిపల్లి రోడ్డు అన్నపూర్ణ కాలనీలో తిరుగుతూ వ్యాపారులతో ముచ్చటించారు. ఈసారి ఎన్నికల్లో తనను గెలిపిస్తే పారిశ్రామిక ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, ఎన్ వి రమణ రెడ్డి, కృష్ణవేణి టిఆర్ఎస్ నాయకులు శంకర్ ధరణిపోచం దుర్గ ప్రసాద్ వల్లాల మల్లేశం వీర లాల్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు .









# కడవెండిలో మరో ఆణిముత్యం

- ఒకేసారి ఐదు ఉద్యోగాలకు ఎంపికైన కడవెండి ముద్దు బిడ్డ...
- తల్లిదండ్రుల కలలను నిజం చేసిన కడవెండి ఆణిముత్యం బాషిపాక భరత్...

**దేవరుప్పుల,అక్షరంన్యూస్:** జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ఒక యువకుడు సాధించిన ఘనత, ఒక వైపు పేదరికం, మరో వైపు విమర్శలు అయినా ఎక్కడా కుంగిపోలేదు, ఎక్కడా ఆగలేదు తల్లిదండ్రులను పేదరికం నుండి విముక్తి చేయాలని వారు కన్న కలలను సాకారం చేయాలకున్నాడు. అంతే ఎక్కడ తడబడక, బయపడకుండా దాని కోసం ఏడేళ్లు నిర్విరామంగా శ్రమించాడు ఆ యువకుడే బషిపాక భరత్. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అన్పించాడు కడవెండి కన్న ముద్దుబిడ్డడు. విమర్శించిన వారి చేతనే శభాష్ అనిపించుకున్నాడు. కృషి, పట్టుదల ఉంటే ఎదైనా సాధించవచ్చని నిరూపిస్తున్న భాషిపాక భరత్ సక్సెస్ స్టోరీ ఇది. ఒక్క ప్రభుత్వ ఉద్యోగమే గగనమైన ఈ రోజుల్లో ఐదు ఉద్యోగాలు ఒకేసారి సాధించాడు ఈ యువకుడు. సాధారణ వ్యవసాయ కూలి కుటుంబంలో పుట్టి కలలు సాకారం చేసుకోవాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పట్టుదల, నిరంతర సాధనలతో వాటన్నింటిని అధిగమించి విజయం సాధించాడు ఈ ఔత్సాహికుడు. ఈ యువకుడి పేరే భాషిపాక భరత్. జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలోని వ్యవసాయ కూలీలు సుజాత - రవి దంపతులకు జన్మించాడు. ఎస్ఎస్సి వరకు స్వంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనిభ్యసించిన భరత్ తరువాత వరంగల్ గవర్నమెంటు పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా, హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో బీ.ఈ సివిల్ ఇంజనీరింగ్, వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీలో ఎంటెక్ స్ట్రక్చరల్ అండ్ కన్స్ట్రక్షన్ ఇంజినీరింగ్ తో పాటు, అంబేద్కర్ ఓపెన్ యూనవర్సిటీ నుండి బ్యాచిలర్స్ ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ కూడా పూర్తి చేశాడు. తాము పడుతున్న కష్టం నువ్వు పడకూడదని బాగా చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని తల్లిదండ్రులు సూచించారు. వారి కలను సాకారం చేయాలని హైదరాబాద్ వెళ్లి పోటీ పరీక్షలకు ఏడేళ్లు సన్నద్ధం అయ్యాడు. కొన్నిపోటీ పరీక్షలలో ఒకటి, రెండు మార్కుల తేడాతో ఉద్యోగాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని అంటున్నాడు. ఆ సమయంలో చాలా మంది నీ వల్ల కాదని విమర్శించారు. అయినా లక్ష్యంపైనే దృష్టి సారించి 1) అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 2)టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ ఓవర్‌సీర్, 3) అసిస్టెంట్ ఇంజనీర్, ఎ4) (గ్రూప్ -4, 5) కేంద్ర ప్రభుత్వంలోని హోమ్ మంత్రిత్వ శాఖలో లెవెల్ 3 ఉద్యోగం మొత్తం ఐదు ఉద్యోగాలు సాధించి విజయకేతనం ఎగరేశాడు. టీఎస్పీఎస్సీ ఇటీవల ప్రకటించిన జిఆర్ఎల్ (జనరల్ ర్యాంకింగ్ లిస్ట్) ప్రకారం 5 ఉద్యోగాలు వస్తున్నాయి అని నిర్ధారించుకున్న భరత్ , ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలోని హోమ్ మంత్రిత్వ శాఖలో విధులు నిర్వహిస్తూ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నియామక పత్రం కోసం ఎదురు చూస్తున్నాడు. ఇన్నాళ్లు పడిన కష్టానికి ఫలితం దక్కిందని, ఇన్నాళ్లు విమర్శకులు చేసిన వారే ఇవాళ శభాష్ అంటున్నారని తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అయితే మనం ఎందులో వెనుక ఉన్నామో గమనించి. స్మార్ట్ వర్క్ చేస్తే విజయం సాధించవచ్చని చెబుతున్నాడు భరత్. నేను ఏడేళ్లుగా పడుతున్న కష్టానికి తగిన ఫలితం లభించింది. నన్ను మా అమ్మనాన్నలు ప్రోత్సహించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే ఓపిక చాలా అవసరం. దేనికి నిరుత్సాహప డకుండా శ్రమిస్తే విజయం సాధించవచ్చని భరత్ అంటున్నాడు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609